# క్రైమ్ మిర్రర్
THE
Voice of Anti Corruption

హైదరాబాద్
2-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 15

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఇక అమరావతే ఆంధ్రాకు శాశ్వత రాజధాని

### చంద్రబాబు దూరదృష్టి వల్లనే సాకారం

- విషం చిమ్ముతున్న వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు
- అమరావతికి సహకరించిన మోడీ, అమిత్ షాలకు ధన్యవాదాలు
- అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక
- రాజధానిపై ఉన్న సందిగ్ధతకు ఇక తెరపడినట్లే
- గత వైకాపా అరచాకంతో రాజధాని లేకుండా పాలన
- ఆనాటి రైతులకు తీవ్ర వేధింపులు..మహిళలపై దాడులు
- లోక్‌సభ చర్చలో ఎంపి పురంధేశ్వరి
- ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు హర్షం

అమరావతికి చట్టబద్ధత ఐదుకోట్ల ఆంధ్రుల విజయం





## దోచుకోవడానికే అమరావతి ప్లాన్

అబద్దాలు, అడ్డగోలు సంపాదన బాబు నైజం

రాష్ట్రానికి రాజధాని అన్నది ఎక్కడా లేదు

కేంద్రానికి మాత్రమే రాజధాని అవసరం

మావిగన్ అంటూ కొత్త ఆలోచన ప్రకటించిన జగన్

అమరావతి,ఏప్రిల్1(ఆర్ఎన్ఎ): చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం

2లో



## ఉదయనిధి స్టాలిన్‌కు అగ్ని పరీక్ష!

రెండోసారి డిఎంకె గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డుతున్న యువనేత

సినీ నటుడు విజయ్ నుంచి గట్టి సవాల్

రెండోసారి గెలిస్తే మాత్రం తమిళనాడులో బలమైన నేతగా..

తమిళనాడు ఎన్నికల సమరం ఆసన్నం అవుతోంది. డీఎంకే రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు తహతహలాడుతోంది. అయితే ఈసారి అన్నా డిఎంకె కూటమి కూడా గట్టి ప్రయత్నం లోనే ఉంది. మధ్యలో విజయ్ టీవీ కె ప్రవేశించింది.

**క్రైమ్ మిర్రర్, చెన్నై:** దీంతో త్రిముఖ పోరు తప్పేలా లేదు. అయితే విజయ్ పార్టీ చీల్చే ఓట్లు ఎవరికి మైనస్? ఎవరికి ప్లస్? అని చెప్పలేకపోతున్నారు రాజకీయ విశ్లేషకులు. అయితే అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ప్రధానంగా డీఎంకేకు ఈ ఎన్నికలు రెండు విధాలుగా అత్యంత కీలకమైనవి. ఒకటి స్టాలిన్ పాలనకు.. రెండు డీఎంకే వారసత్వానికి

2లో

# హరీష్ ఒంటరి!

## తెర వెనుక కేటీఆర్ వ్యూహం

గులాబీ పార్టీలో అంతర్గత విభేదాలను వాడుకుంటున్న రేవంత్

బిజెపి ఎదగకుండా ఉండేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి గట్టి ప్లాన్

బండి సంజయ్ అనుమానం కూడా అదే

బిఆర్ఎస్ నేతల విషయంలో సీఎం రేవంత్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారా? కేవలం హరీష్ రావు పైన ఎందుకు దృష్టి పెట్టారు? కేటీఆర్ పై ఎందుకు కనికరం చూపిస్తున్నారు? అంటే వారి మధ్య విభజన రేఖ గీయాలనా? అదే సీఎం రేవంత్ ముఖ్య ఉద్దేశ్యమా? అంటే అవుననే అంటున్నారు తెలంగాణ పొలిటికల్ పండితులు. పక్క వ్యూహంతోనే రేవంత్ అడుగులు వేస్తున్నారని చెబుతున్నారు.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** హరీష్ రావు టార్గెట్..తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రధానంగా మాజీ మంత్రి హరీష్ రావును టార్గెట్ చేసుకుంటున్నారు. అయితే రేవంత్ వ్యూహాత్మకంగా హరీష్ రావును ఒంటరి చేస్తున్నారు అని అనుమానం కలుగుతుంది. కేటీఆర్ విషయంలో ఒకలా.. హరీష్ విషయంలో

- మిగతా 2వ పేజీలో



## నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర

3వేల మందితో పోలీస్ బందోబస్తు

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** నగరంలో హనుమత్ జయంతికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు.

మిగతా 2లో



## నేటి నుంచి భూభారతి అమలు

ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



3లో

## కువైట్ విమానాశ్రయంపైకి ఇరాన్ డ్రోన్లు

- చమురు ట్యాంక్ పేలి భారీగా మంటలు
- ఖతర్‌లో చమురు నౌకపైనా దాడులు
- యూఏఈలో భారతీయునికి గాయాలు
- ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబుల వర్షం
- టెహ్రాన్‌లో ఫెంటానిల్ ఫ్యాక్టరీపై దాడి

దుబాయ్/వాషింగ్టన్: పశ్చిమాసియాలో ఇజ్రాయెల్-- అమెరికా, ఇరాన్ నడుమ యుద్ధం తీవ్రస్థాయిలో కొనసాగుతూనే ఉంది. కువైట్ అంతర్జాతీయ విమానాశ్రయంపై ఇరాన్ బుధవారం దాడులకు దిగింది.

మిగతా 2లో

## ప్రపంచానికి ఒరాకిల్ భారీ కుదపు

30వేల మంది టెక్కీల తొలగింపు

అందులో 12వేమంది భారీతయులు



**న్యూయార్క్,(క్రైమ్ మిర్రర్):** అమెరికా టెక్ దిగ్గజం ఒరాకిల్ మంగళవారం ఒక్కసారిగా భారీ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రపంచవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 1.62 లక్షల మంది సిబ్బందిలో 18 శాతం, అంటే దాదాపు 30,000 మందిని

## మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

సిఐడి విచారణ జరిగితే తేలేదేమీ ఉండదు

- కడియం ఏ పార్టీలో ఉన్నాడో తెలపాలన్నాం
- ఇవన్నీ అడిగితే కేసులతో వేధింపులా
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో జరిగే మైనింగ్ స్కామ్‌ను హరీశ్‌రావు అసెంబ్లీలో ఆధారాలతో సహా బయటపెట్టారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మైనింగ్ స్కామ్ మీద హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశామని పేర్కొన్నారు. హౌస్ కమిటీ వేయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఏం సమస్య అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీఐడీ ఎంక్వైరీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని.. మంత్రి మీద సీఐడీ ఎంక్వైరీ వేస్తే న్యాయం ఎలా జరుగుతుందని ఆయన ప్రశ్నించారు.

# ఉదయనిధి స్టాలిన్‌కు అగ్ని పరీక్ష!

ఈ ఎన్నికలు చాలా ముఖ్యం. ప్రధానంగా ఉదయనిధి స్టాలిన్ భవిష్యత్తుకు అత్యంత కీలకం.

**పార్టీలో కీలక పాత్ర..**

ప్రస్తుతం డీఎంకేలో ఉదయనిధి స్టాలిన్ పాత్ర చాలా కీలకం. ముఖ్యమంత్రి ఎం కె స్టాలిన్ పార్టీకి మార్గదర్శక ఉన్నారు. విధానకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన కుమారుడు ఉదయనిది స్టాలిన్ క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని నడిపిస్తున్నారు. అందుకే ఈ ఎన్నికలు ఉదయనిధికి కేవలం ఒక ఎన్నికలు మాత్రమే కావు. ఆయన రాజకీయ భవిష్యత్తుకు, వారసత్వ గుర్తింపునకు నిర్ణయించే అగ్ని పరీక్ష. డీఎంకే ను వరుసగా రెండోసారి అధికారంలోకి తీసుకు రాగలిగితే మాత్రం పార్టీపై ఆయన పట్టు తిరుగులేనిదిగా మారుతుంది అనేది రాజకీయ వర్గాల మాట.

**రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు..**

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను చుట్టేస్తున్నారు ఉదయనిధి. ముఖ్యమంత్రి స్టాలిన్ కేవలం జిల్లా కేంద్రాల్లో జరిగే ప్రధాన బహిరంగ సభలకు పరిమితం అవుతున్నారు. కానీ ఉదయనిధి మాత్రం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోనూ పర్యటిస్తున్నారు. రోడ్డు షో లతోపాటు గల్లీ మీటింగుల ద్వారా ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా యువతతో పాటు మహిళా ఓటర్లను ఆకట్టుకోవడంలో ఆయన సక్సెస్ అవుతున్నట్లు తెలుస్తోంది. తన ప్రసంగాల్లో ద్రావిడ మోడల్ అభివృద్ధిని వివరిస్తూనే కేంద్రంలోని బిజెపి పై ఘాటు విమర్శలు చేస్తున్నారు. ఇటీవల ఆయన చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో రాజకీయ సెగలు పుట్టించడమే కాకుండా.. కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

## కొత్త సవాల్..

అయితే తమిళనాడులో సినీ చరిష్మ ఎక్కువగా ఉంటుంది. అయితే ఏకకాలంలో అటు సినిమా, ఇటు కుటుంబ రాజకీయపరంగా గొప్ప చరిష్మ సాధించారు ఉదయనిధి స్టాలిన్. కానీ తమిళ సూపర్ స్టార్ విజయ్ రాజకీయ రంగ ప్రవేశం తో ఉదయనిధికి ఒక కొత్త సవాల్ ఎదురైంది. విజయ్ నుంచి డీఎంకేకు ఎటువంటి నష్టం జరగకుండా ఉదయనిధి స్టాలిన్ కష్టపడాల్సి వస్తోంది. సినిమా గ్లామర్ కంటే సంక్షేమ పథకాల గ్లామర్ గొప్పదని ప్రజలకు ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో డీఎంకే విజయం సాధిస్తే తన తండ్రి స్టాలిన్ నుంచి పార్టీతో పాటు ప్రభుత్వ పగ్గాలు తీసుకునేందుకు ఉదయనిధి స్టాలిన్ కు చక్కటి అవకాశం కలుగుతుంది. అందుకే ఆయన కష్టపడుతున్నారు. కానీ ఆ కష్టానికి తగిన ప్రతిఫలం లభిస్తుందా? లేదా అనేది చూడాలి.

**అందరికీ టార్గెట్..**

ప్రస్తుతం తమిళనాడులో అన్ని రాజకీయ పార్టీలకు ఉదయనిధి స్టాలిన్ టార్గెట్ అయ్యారు. ఆయనను వారసత్వ రాజకీయంగా అభివర్ణిస్తూ నేతలు మాటల దాడి చేస్తున్నారు. అందుకే విమర్శలను తిప్పి కొట్టాలంటే కేవలం మాటలతో సరిపోదని భావిస్తున్నారు ఉదయనిధి స్టాలిన్. ఎన్నికల ఫలితాల ద్వారా తన పట్టును మరోసారి చాటి చెప్పాలని భావిస్తున్నారు. అందుకే అభ్యర్థుల ఎంపిక నుంచి మ్యానిఫెస్టో రూపకల్పన వరకు అన్నింట ఆయన ముద్ర ఉండేలా చూసుకుంటున్నారు. పార్టీలో సీనియర్ నేతలను కలుపుకుపోతూనే కొత్త తరం నాయకత్వానికి ఆయన పెద్దపీట వేస్తున్నారు.

# నేడు నగరంలో హనుమాన్ శోభాయాత్ర

ఇకపోతే గురువారం హనుమత్ జయంతి సందర్భంగా శోభాయాత్ర నిర్వహించడం ఏటా ఆనవాయితీగా వస్తోంది. ఏప్రిల్ 2న హనుమాన్ శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించాక పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రధాన యాత్రలో సుమారు 168 శోభాయాత్రలు కలవనున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకో కుండా సుమారు 3వేల మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.యాత్ర నిర్వహణలో వలంటీర్లకు తగిన శిక్షణ ఇచ్చి, రోప్ పార్టీ సభ్యులను అధిక సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. ఫ్లై ఓవర్లు, రైల్వే బ్రిడ్జిల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు మళ్లింపులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గౌలిగూడ రామమందిరాన్ని దర్శించుకున్న సీపీ సజ్జనార్ అక్కడి నుంచి తాడ్‌బండ్ హనుమాన్ దేవాలయం వరకు ఉన్న 12 కిలోమీటర్ల శోభాయాత్ర మార్గాన్ని వాహనంపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో రోడ్లపై చెత్తాచెదారం, మట్టికుప్పలు, రాళ్లు లేకుండా, రోడ్డుపైకి వచ్చే చెట్టుకొమ్మలు తొలగించే పనులు చేస్తున్నారు. ప్రజలు శాంతియుతంగా యాత్ర జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి భూభారతి అమలు

హైదరాబాద్,ఏప్రిల్1(ఆర్ఎన్ఎ): తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు.

# హరీష్ ఒంటరి!



(మొదటి పేజీ తరువాయి)

మరోలా సీఎం రేవంత్ వ్యవహార శైలి ఉంది. అసెంబ్లీ వేదికగా రేవంత్ రెడ్డి చేసే విమర్శలు, విసిరే సవాళ్లు ప్రధానంగా హరీష్ రావు పైనే ఉంటున్నాయి. అయితే దీనిని సీక్రెట్ డీల్ గా చాలామంది అనుమానిస్తున్నారు. అయితే అటు బిజెపి సైతం కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో లక్ష కోట్ల రూపాయల ప్రధాతనం వృధా అయ్యిందని పార్లమెంట్ వేదికగా ప్రకటించడం రేవంత్ కు అస్త్రంగా మారింది.

**బాంబు పేల్చిన బండి సంజయ్..**

మరోవైపు బండి సంజయ్ బాంబు పేల్చారు. హరీష్ రావు అవినీతిని ఎండగట్టారు కేంద్రమంత్రి. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణను కేవలం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు పరిమితం చేయడం వెనుక పెద్ద వ్యూహం ఉందని సంజయ్ తేల్చి చెప్పారు. ఈ మూడు బ్యారేజీల వ్యవహారంలో హరీష్ రావు పాత్రను ఎత్తిచూపే అవకాశం ఉండడంతోనే విచారణను అక్కడితో ఆపేసారని అన్నారు. లక్ష కోట్ల అవినీతి జరిగిన మొత్తం ప్రాజెక్టుపై సమగ్ర విచారణ చేయిస్తే కేసీఆర్ కుటుంబం ఇరుక్కుపోతుందనే భయం రేవంత్ లో ఉందని బిజెపి ఆరోపిస్తోంది. అందుకే హరీష్ రావును రాజకీయంగా దెబ్బతీస్తే గులాబీ పార్టీ బలహీన పడుతుందని రేవంత్ ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకే హరీష్ రావు ను టార్గెట్ చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి.

## కార్నర్ బిజెపి..

ఈ మొత్తం సీన్ చూస్తుంటే తెలంగాణలో బిజెపి బలపడకూడదు అనే ఆలోచనలో భాగమేనని అర్థం అవుతోంది. తెలంగాణలో బిజెపి ఎదుగుదలను అడ్డుకోవడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ ఒక్కటవుతున్నాయన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రేవంత్ రెడ్డి తన ప్రధాన ప్రత్యర్థిగా హరీష్ రావును ఎంచుకోవడం ద్వారా గులాబీ పార్టీలో అంతర్గత విభేదాలు వాడుకోవాలని చూస్తున్నారు. ఒకవేళ హరీష్ రావు అవినీతి కేసుల్లో ఇరుక్కుపోతే కేటీఆర్ నాయకత్వానికి పోటీ లేకుండా చేయవచ్చు. అది అంతిమంగా ఆ పార్టీని మరింత బలహీనం చేస్తుందని అంచనా వేయవచ్చు. అయితే కేటీఆర్ విషయంలో ప్రభుత్వం చూపిస్తున్న మౌనం వెనుక ఏదో ఉందన్న అనుమానం తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఉంది.

**కఠిన చర్యలు ఏవి?**

కేటీఆర్ విషయంలో చాలా రకాల ఆరోపణలు వచ్చాయి. చాలా కేసులు తెరపైకి వచ్చాయి. కానీ ఎన్నడూ ఆయన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలకు దిగలేదు. ఇప్పుడు ఇదే చర్చకు దారితీస్తోంది. డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేసింగ్ వివాదం, ఫామ్ హౌస్ కేసులు వంటి అంశాల్లో కేటీఆర్ పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదు ప్రభుత్వం. కేటీఆర్, కవితల మధ్య రాజీ కుదిరించేందుకు రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని.. ఆయనే మధ్యవర్తిత్వం వహిస్తున్నారని బండి సంజయ్ చేసిన ఆరోపణలు పొలిటికల్ వర్గాల్లో ప్రకంపనలు రేపుతున్నాయి. కేటీఆర్ అంటే రేవంత్ రెడ్డికి ఒక సాఫ్ట్ కార్నర్ ఉందన్నది బండి సంజయ్ అభిప్రాయం. అంటే హరీష్ రావును నిర్వీర్యం చేస్తే గులాబీ పార్టీ బలహీన పడుతుందన్నది రేవంత్ ఆలోచనగా అర్థం అవుతుంది.

# ఇక అమరావతే ఆంధ్రాకు శాశ్వత రాజధాని

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలపడంతో ఏపీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజలంతా గర్వించే క్షణాలివని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందని.. లోక్ సభలో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ ట్వీట్ చేశారు. అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్న వారికి రాబోయే రోజుల్లో ప్రజలు బలమైన గుణపాఠం నేర్పిస్తారని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తోడ్పాటును అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో.. అమరావతి ప్రజారాజధానిగా, భావితరాల అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 'లోక్ సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందిన ఈ చారిత్రక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది పౌరులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా. ఈరోజు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలుస్తుంది. అమరావతిని ఏపీ ఏకైక, శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ అమరావతి బిల్లు ఆమోదం పొందడం ప్రజా సంకల్పం, స్థైర్యం, ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తోంది. రాజధానికి 33,000 ఎకరాలకు పైగా భూమిని అప్పగించి సాటిలేని త్యాగం చేసిన అమరావతి ప్రాంత రైతాంగానికి నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వారి చేసిన త్యాగం తరతరాలపాటు గుర్తుండిపోతుందని అన్నారు. అమరావతి నిర్మాణానికి పునాది వేసి అచంచలమైన నిబద్ధత కలిగిన సీఎం చంద్రబాబు దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఈ కలను సాకారం చేయడంలో నిరంతర మద్దతు అందించిన ప్రధాని మోదీ, ఎన్డీయే ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గత ప్రభుత్వపు తిరోగమన, ఏకపక్ష నిర్ణయాల వల్ల తలెత్తిన సవాళ్ల సమయంలో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. తమ ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ప్రగతి, స్థిరత్వానికి అనుగుణమైన భవిష్యత్తును ఎంచుకున్నారు. పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించడంతో ఆంధ్రప్రదేశ్ ప్రజల్లోనే కాకుండా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారుల్లో బలమైన నూతన విశ్వాసం చిగురించింది. 'స్వర్ణ ఆంధ్ర-2047' కలను సాకారం చేయడంలో అమరావతి కీలకపాత్ర పోషిస్తుందని, అలాగే ప్రధాని మోదీ 'వికసిత్ భారత్-2047' లక్ష్యానికి గణనీయమైన తోడ్పాటును అందిస్తుందని దృఢంగా విశ్వసిస్తున్నా' అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

ఏపీ ప్రజలు చేసుకున్న దురదృష్టమని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో దోపిడీకి రంగం సిద్ధం చేశారని మండిపడ్డారు. అబద్దాలు, అడ్డగోలు సంపాదన చంద్రబాబుకు తెలిసిన విద్య అని అన్నారు. చంద్రబాబుకు నిజాయితీ, చిత్తశుద్ధి లేవని, ఆయన దృష్టిలో పరిపాలన అంటే కేవలం అవినీతి, దోపిడీ మాత్రమేనని జగన్ దుయ్యబట్టారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ నిప్పులు చెరిగారు. గత వారం శాసనసభలో అమరావతిపై ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నమని జగన్ విమర్శించారు. అసలు రాజ్యాంగంలో రాష్ట్రానికి 'రాజధాని' అనే పదమే లేదని, కేవలం దేశానికి మాత్రమే రాజధాని ఉంటుందని స్వయంగా మంత్రి పార్థసారథి చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాజధాని అనేది రాష్ట్రాల ఇష్టమని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ రాజధానులను తామే నిర్ణయించుకున్నాయని తెలిపారు. అలాంటప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ తీర్మానాల పేరుతో ఎందుకు డ్రామాలు ఆడుతోందని జగన్ ప్రశ్నించారు. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ పలు ఆసక్తికరమైన ప్రశ్నలు సంధించారు. గతంలో 50 వేల ఎకరాల్లో మౌలిక సదుపాయాలకు లక్ష కోట్లు అవుతుందని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అదనంగా మరో 50 వేల ఎకరాలు ఎందుకు అడుగుతున్నారని నిలదీశారు. చదరపు అడుగుకు రూ. 11 వేల నుండి రూ. 14 వేల వరకు ఖర్చు అవుతుందని చెప్పడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఏ స్కాములు లేకపోతే అంత ఖర్చు ఎందుకు అవుతుంది? అభివృద్ధికి అవసరమైన రెండు లక్షల కోట్లు ఎక్కడి నుండి వస్తాయి? ఈ ప్రాజెక్ట్ ఎన్నేళ్లకు పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. ఐదున్నర గంటల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇలాంటి కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, కేవలం తనను , వైసీపీని దూషించడానికే సభను వాడుకున్నారని జగన్ మండిపడ్డారు. ఒకవైపు అసెంబ్లీని పిలిచిన ప్రభుత్వం, అదే చట్టసభలో భాగమైన కౌన్సిల్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. కౌన్సిల్‌లో చంద్రబాబు అవినీతిని సభ్యులు కడిగిపారేస్తారనే భయంతోనే బాబు ఈ నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో ఎవరూ రాజధానిని మార్చకుండా చట్టం తెస్తామన్న చంద్రబాబు వ్యాఖ్యలపై జగన్ స్పందిస్తూ.. అసెంబ్లీలో చట్టసవరణలు చేసే అధికారం సభకు ఉంటుందన్న విషయం బాబుకు తెలియదా అని ప్రశ్నించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికే చంద్రబాబు ఇటువంటి విన్యాసాలు చేస్తున్నారని, ఆయన అసలు రంగు ప్రజలందరికీ తెలుసని జగన్ స్పష్టం చేశారు.

# మంత్రి పొంగులేటి అక్రమాలపై హౌజ్ కమిటీ కోరాం

మంత్రిని సీఐడీ అధికారులు ప్రశ్నించే అవకాశం ఉంటుందా అని పాడి కౌశిక్ రెడ్డి అడిగారు. అందుకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశామని తెలిపారు. అయితే దానం నాగేందర్; కడియం శ్రీహరితో ముఖ్యమంత్రి మాట్లాడించారని చెప్పారు. దానం నాగేందర్ నోటికొచ్చినట్లు మాట్లాడి బెదిరించారని తెలిపారు. అన్నం పెట్టిన కేసీఆర్ గురించి కడియం శ్రీహరి తప్పుగా మాట్లాడారని పాడి కౌశిక్ రెడ్డి మండిపడ్డారు. కడియం శ్రీహరికి కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు. సిట్టింగ్‌ను కాదని కడియం శ్రీహరికి కేసీఆర్ టికెట్ ఇచ్చారని గుర్తుచేశారు. అందుకే నువ్వు ఏ పార్టీలో ఉన్నావని కడియం శ్రీహరిని అడిగామని తెలిపారు. తనతోపాటు బీఆర్ఎస్ సభ్యులందరూ అడిగారని,ఇది తప్పా అని నిలదీశారు. కాంగ్రెస్ వాళ్ల దగ్గర ఎందుకు కూర్చున్నావని ప్రశ్నించాం.. అది తప్పా అని ప్రశ్నించారు. నువ్వు ఏ పార్టీ పక్షాన మాట్లాడుతున్నావని కడియం శ్రీహరిని అడిగామన్నారు. కానీ కాంగ్రెస్ ఎమ్మెల్యే అందరూ నన్ను టా÷-గ్గ÷ట్ చేశారని పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలబడినందుకు తనను టార్గెట్ చేశారని అన్నారు. నిరుద్యోగుల పక్షాన ఉద్యోగాలు అడిగినందుకు టార్గెట్ చేస్తున్నావా అని ప్రశ్నించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నావా అని నిలదీశారు. ప్రజల కోసం పోరాడుతున్నందుకే తన గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఎథిక్స్ కమిటీకి కాంగ్రెస్ నేతల తిట్లు కనిపించవా అని ప్రశ్నించారు. దానం తిట్లు ఎథిక్స్ కమిటీకి రావా అని అడిగారు. అసెంబ్లీలో కాంగ్రెస్ నేతలు మాట్లాడిన బూతులు అందరూ చూశారని తెలిపారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్‌లో ఉంటే కేసీఆర్, హరీశ్‌రావును ఎందుకు విమర్శించారని ప్రశ్నించారు. హామీలపై మేం ప్రశ్నిస్తే మమ్మల్ని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టార్గెట్ చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్ మండిపడ్డారు.

# ప్రపంచానికి ఒరాకిల్ భారీ కుదపు

(మొదటి పేజీ తరువాయి)

తొలగించినట్లు సమాచారం. వీరిలో ఏకంగా 12,000 మంది భారతదేశానికి చెందిన ఉద్యోగులే కావడం గమనార్హం. అమెరికా కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటలకు వేలాది మంది ఉద్యోగులకు ఒకేసారి లేఆఫ్ మెయిల్స్ పంపించారు. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా వారి రోల్స్ అవసరం లేదని పేర్కొంటూ తొలగింపు ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 31నే వారి చివరి పనిదినంగా ప్రకటించడంతో పాటు, కంపెనీ ల్యాప్‌టాప్‌లు, సిస్టమ్‌ల యాక్సెస్‌ను వెంటనే నిలిపివేయడం ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ లేఆఫ్స్ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ఒరాకిల్ ఇండియాలో సుమారు 30,000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, వారిలో గణనీయమైన శాతం ఈ కోతలకు గురైనట్లు సమాచారం. అమెరికా, కెనడాలో తొలగించిన ఉద్యోగుల్లో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులే ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మేనేజీరియల్ స్థాయిలో ఉన్న ఉద్యోగులే ఎక్కువగా ఈ వేటుకు గురైనట్లు సమాచారం. ఇది ఒక్క విడత మాత్రమేనని, ఇంకా మరిన్ని లేఆఫ్స్ ఉండే అవకాశం ఉందన్న వార్తలు ఉద్యోగుల్లో ఆందోళన పెంచుతున్నాయి. ఏ సమయంలోనైనా మరో చేదు వార్త వినాల్సి వస్తుందేమోనని ఐటీ ఉద్యోగులు టెన్షన్ పడుతున్నారు. ఒరాకిల్ ప్రస్తుతం నష్టాల్లో లేదు. ఇటీవల ముగిసిన త్రైమాసికంలో కంపెనీ లాభాలు గత ఏడాదితో పోలిస్తే 95శాతం పెరిగి 6.13 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే, కంపెనీ ఇప్పుడు ఏఐ డేటా సెంటర్ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టుతోంది.

# అమరావతిపై చర్చలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

## నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎంపిలు..తెలంగాణ విభజన హామీలు నెరవేర్చాలన్న ఎంపి వంశీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఏపీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను కాంగ్రెస్ కాల్చిచంపిందని వ్యాఖ్యానించారు. చివరి దశ ఉద్యమంలో కూడా 1200 మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించుకున్నారన్న కిషన్ రెడ్డి.. సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ కల సాకారమైందన్నారు. అయితే గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని ఆరోపించారు. ఏపీలో ఏడు ఎయిర్ పోర్టులు ఉంటే.. తెలంగాణలో ఒక్కటే ఎయిర్ పోర్టు ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహార శైలితోనే తెలంగాణకు ఎయిర్ పోర్టులు రాలేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధిలో ముందుకెళ్లాలని సూచించారు. అన్నదమ్ముల్లాగా అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. మోడీ అందిస్తున్న చేయూత వల్ల తెలంగాణలో రైలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతర తెలిపారు.



కిషన్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలన్నారు. బీజేపీ ఇచ్చిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తెలంగాణకు కేంద్రం బకాయిలు చెల్లించాలనన్నారు. ఏపీ చేపట్టిన బనకచర్లతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన 200 టీఎంసీల నీళ్లు ఏపీ డైవర్ట్ చేస్తుందని ఆరోపించారు. బనకచర్లతో వందలాది ఎకరాలు నీట మునుగుతదన్నారు. తెలంగాణ కష్టాల మీద ప్రధాని మోదీ దృష్టిపెట్టాలన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్‌పోర్టు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు కోసం రిక్వెస్ట్ చేశామన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అంతర్గాం మండల కేంద్రంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 591 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యమవుతుందా అనే విషయమై ప్రీ ఫిజిబులిటీ స్టడీ చేసేందుకు రూ.40.53 లక్షల ఫీజును ఎయిర్? పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్? సెక్రటరీ వికాస్? రాజ్ గతేడాదిలో ఉత్తర్వులు జారీ చేశారు.

# ఈ వేసవిలో మండుటెండలు ఖాయం

### మూడు నెలలు ఎండలు, వడగాలులు తప్పవు

### భారత వాతావరణశాఖ హెచ్చరిక

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో ఈ వేసవి సీజన్ మొత్తం ఎండ మంట పుట్టించనుంది. ఏప్రిల్ నుంచి జూన్ వరకు పగటి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదుకానున్నాయని వాతావరణ వాఖ హెచ్చరించింది. రానున్న మూడు నెలలకు దేశంలో వాతావరణ పరిస్థితులు, ఎండలు, వడగాడ్పులు, వర్షాలపై భారత వాతావరణ శాఖ(ఐఎండీ) బులెటిన్ విడుదల చేసింది. వచ్చే మూడు నెలలు రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారే అవకాశం ఉంది. ఏపీతోపాటు ఒడిశా, తెలంగాణలో కొంత భాగం, పశ్చిమ బెంగాల్, బిహార్, యూపీ, ఈశాన్య రాష్ట్రాల్లో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుకానున్నాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా అంతకంటే తక్కువగా నమోదవుతాయి. ఈ మూడు నెలల్లో ఎక్కువ రోజులు వడగాడ్పులు వీయనున్నాయి. ఏప్రిల్‌లో సగటున మూడు, నాలుగు రోజులు, మే, జూన్ నెలల్లో పది, అంతకంటే ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. రాత్రి వాతావరణం కూడా వేడిగానే ఉండనుంది. దేశంలోని 95 శాతం ప్రాంతాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఎక్కువ రోజులు వడగాడ్పులు వీస్తాయి. ఏప్రిల్‌లో రాష్ట్రంలోని గోదావరి జిల్లాలు తప్ప మిగిలిన ప్రాంతాల్లో పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు సగటు కంటే ఎక్కువగా నమోదవుతాయి. ఇక ఏప్రిల్‌లో ఈశాన్య రాష్ట్రాలు తప్ప దేశంలోని అనేక ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదుకానుంది. మార్చిలో సాధారణ వర్షపాతం 29.9 మిల్లీమీటర్లకుగాను 33.7 మిల్లీమీటర్లు నమోదైంది.

# అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

### ఆందోళనలో ఆయకట్టు రైతాంగం

### కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు. మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి



పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

### ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం

### వేలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరే అవకాశం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళు ్లగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా



అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు, గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ధి చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది.ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ్ర÷నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. టా÷-గ్గం÷ట్లు పూర్తికాకపోతే నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

# కొత్తగా నమోదు చేసుకున్న రైతులకు ఊరట

### వారికి కూడా రైతుభరోసాకు ప్రభుత్వం సానుకూలం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలోని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రేవంత్ సర్కార్ భారీ ఊరటనిచ్చింది. ఇప్పటివరకు పాత లబ్ధిదారులకే పరిమితమైన రైతు భరోసా పథకాన్ని, కొత్తగా భూములు కొనుగోలు చేసి పట్టా పొందిన రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పట్టా పొందిన సుమారు 85 వేల మంది రైతులు ఉన్నారని అంచనా వేయగా, వారిలో ఇప్పటికే 62 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రైతుల అర్హత, భూమి వివరాలు, పట్టాదారుల నిజానిజాలను నిర్ధారించిన తర్వాత వారం, పది రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయనున్నారు. అర్హులుగా తేలిన కొత్త రైతులకు ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీల మధ్య యాసంగి రెండో విడత రైతు భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ సీజన్‌లో సుమారు రూ. 9,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత వానాకాలం సీజన్‌లో లబ్ధి పొందిన ప్రతి రైతుకు, ఈ యాసంగిలో కూడా ఎటువంటి కోతలు లేకుండా పూర్తిస్థాయి పెట్టుబడి సాయం అందనుంది.

# ఆరు గ్యారెంటీలపై నిలదీయండి: రామ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# అమరావతి బిల్లును స్వాగతించిన మంత్రి పొన్నం

### తెలంగాణ హామీలు అమలు చేయాలని డిమాండ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపారు. రాజధాని నిర్మాణం ద్వారా ఎపి పురోగమించాలని ఆకాంక్షించారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం వంటి హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

### 5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర

### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




# అమరావతిపై చర్చలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

## నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎంపిలు..తెలంగాణ విభజన హామీలు నెరవేర్చాలన్న ఎంపి వంశీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఏపీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమాకారులను కాంగ్రెస్ కాల్చిచంపిందని వ్యాఖ్యానించారు. చివరి దశ ఉద్యమంలో కూడా 1200 మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించుకున్నారన్న కిషన్ రెడ్డి.. సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ కల సాకారమైందన్నారు. అయితే గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని ఆరోపించారు. ఏపీలో ఏడు ఎయిర్ పోర్టులు ఉంటే.. తెలంగాణలో ఒక్కటే ఎయిర్ పోర్టు ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహార శైలితోనే తెలంగాణకు ఎయిర్ పోర్టులు రాలేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్దిలో ముందుకెళ్లాలని సూచించారు. అన్నదమ్ముల్లాగా అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. మోడీ అందిస్తున్న చేయత వల్ల తెలంగాణలో రైలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతర తెలిపారు.



కిషన్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలన్నారు. బీజేపీ ఇచ్చిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తెలంగాణకు కేంద్రం బకాయిలు చెల్లించాలనన్నారు. ఏపీ చేపట్టిన బనకచర్లతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన 200 టీఎంసీల నీళ్లు ఏపీ డైవర్ట్ చేస్తుందని ఆరోపించారు. బనకచర్లతో వందలాది ఎకరాలు నీట మునుగుతదన్నారు. తెలంగాణ కష్టాల మీద ప్రధాని మోదీ దృష్టిపెట్టాలన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్‌పోర్టు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు కోసం రిక్వెస్ట్ చేశామన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అంతర్గాం మండల కేంద్రంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం 591 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యమవుతుందా అనే విషయమై ప్రీ ఫిజిబులిటీ స్టడీ చేసేందుకు రూ. 40.53 లక్షల ఫీజును ఎయిర్? పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఛీప్? సెక్రటరీ వికాస్? రాజ్ గతేడాదిలో ఉత్తర్వులు జారీ చేశారు.

## కువైట్ విమానాశ్రయంపైకి ఇరాన్ డ్రోన్లు

అక్కడి ఇంధన నిల్వ ట్యాంకులనే లక్ష్యంగా చేసుకుని డ్రోన్లు ప్రయోగించింది. ఒక ట్యాంక్ పేలిపోయి విమానాశ్రయంలో భారీగా మంటలు చెలరేగినట్టు కువైట్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. ఖతర్ తీర సమీపంలో ఆ దేశానికి చెందిన ఓ చమురు నౌకపై కూడా ఇరాన్ క్రూయిజ్ క్షిపణితో దాడి చేసింది. దాంతో అందులోని 21 మంది సిబ్బందిని హుటాహుటిన ఖాళీ చేయించారు. యూఏఈలోని ఫుజైరాలో డ్రోన్ శకలాలు తాకి ఒక వ్యక్తి మరణించాడు. బహ్రెయిన్‌పై కూడా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడులకు దిగింది. పలు క్షిపణులు, డ్రోన్లను నేలకూల్చినట్టు జోర్డాన్, సౌదీ అరేబియా ప్రకటించాయి. యూఏఈలోని ఉమ్ అల్ థౌబ్ పారిశ్రామిక ప్రాంతంపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో ఒక భారతీయుడు గాయపడ్డాడు. బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తి మరణించాడు. తన ప్రధాన శత్రువైన ఇజ్రాయెల్‌పై కూడా ఇరాన్ భారీ స్థాయిలో విరుచుకుపడింది. దేశవ్యాప్తంగా పలు నగరాలపై క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించింది. దాంతో ఎక్కడ చూసినా సైరన్ల మోత విని?పంచింది. ఐదుగురికి పైగా గాయపడ్డట్టు సమాచారం. హూతీ రెబెల్స్ కూడా ఇజ్రాయెల్‌పైకి క్షిపణులు ప్రయోగించారు! ఉత్తర ఇరాక్‌లోని ఇర్బిల్‌లో బ్రిటన్ ఇంధన సంస్థ బీపీకి చెందిన నిల్వ కేంద్రంపై డ్రోన్ దాడులు జరిగాయి. దాంతో అక్కడ మంటలు చెలరేగినట్టు సమాచారం. ఇరాన్‌కు దన్నుగా యుద్ధ రంగంలోకి దిగేందుకు సిద్ధమని రష్యా అనుకూల చెచెన్ ఫైటర్లు ప్రకటించారు! పోరును మరింత ఉధృతం చేసేందుకు ఇజ్రాయెల్ వ్యతిరేక శక్తుల మద్దతు కూడా కూడగడతామని ఇరాన్ సుప్రీం నేత మొజ్తబా ఖమేనీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు పశ్చిమాసియాలో శాంతి స్థాపనకు చైనా, పాకిస్తాన్ ఐదు సూత్రాల ప్రణాళికను ప్రతిపాదించాయి. అమెరికా, ఇజ్రాయెల్ కూడా ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో దాడులకు దిగాయి. రాజధాని టెహ్రాన్ పేలుళ్లతో దద్దరిల్లిపోయింది.

## అడుగంటుతున్న జూరాల ప్రాజెక్ట్

### ఆందోళనలో ఆయకట్టు రైతాంగం

### కర్నాకటతో మాట్లాడనున్న మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రాణాధారమైన జూరాల ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజీకి చేరుకోవడంతో పాలమూరు రైతాంగం ఆందోళన చెందుతోంది. దీంతో సాగునీటితో పాటు, తాగునీటి కష్టాలు తప్పేలా లేవు. ఎండలు ముదురుతున్న కొద్దీ ప్రాజెక్టులో నీటి మట్టం అట్టడుగుకు పడిపోవడంతో కోయిల్ సాగర్ లిఫ్ట్ మోటార్లకు నీరు అందడం లేదు. దీని ప్రభావం కోయిల్ సాగర్ చివరి ఆయకట్టుపై తీవ్రంగా పడుతోంది, సాగునీరు అందక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయే స్థితికి చేరుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కోయిల్ సాగర్ ఆయకట్టును ఆదుకోవడానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ప్రభుత్వాన్ని , సంబంధిత మంత్రిని కోరారు. మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ఈ సాగునీటి సంక్షోభాన్ని పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి జూరాలకు నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే నీటి



పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో ఫోన్ లో మాట్లాడి, జూరాలకు కనీసం 5 టీఎంసీల నీటిని తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఫోన్ సంప్రదింపులకే పరిమితం కాకుండా, ఈ సమస్య పరిష్కారం కోసం పాలమూరు జిల్లాకు చెందిన మంత్రులు , ఎమ్మెల్యేల బృందం మరో వారం రోజుల్లో బెంగళూరు వెళ్లి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను నేరుగా కలవాలని నిర్ణయించుకుంది. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటిని విడుదల చేస్తేనే ఎండిపోతున్న పంటలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుంది.

# కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తీపి కబురు

### ఇక నేరుగా ఖాతాల్లో జీతాలు జమచేయనున్న ప్రభుత్వం

### వేలాది మంది ఉద్యోగులకు లబ్ది చేకూరే అవకాశం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలోని వేలాది మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపి కబురు అందించింది. గత కొన్నేళ్లుగా వేతనాల చెల్లింపులో ఎదురవుతున్న తీవ్ర జాప్యం, మధ్యవర్తుల అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఏప్రిల్ నెల నుంచి ఈ ఉద్యోగులందరికీ నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే జీతాలు జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనాలు అందుతుంటాయి. దీనివల్ల కమిషన్ల పేరిట కొంత మొత్తం కట్ అవ్వడమే కాకుండా, నెలల తరబడి జీతాలు రాక కార్మికులు ఇబ్బందులు పడేవారు. తాజా నిర్ణయంతో మున్సిపాలిటీలు,



గురుకులాలు, విద్యా సంస్థలు, ఆరోగ్య శాఖ , మైనార్టీ సంక్షేమ శాఖల్లో పనిచేసే వేలాది మందికి లబ్ది చేకూరనుంది. నేరుగా ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరుగుతుంది. ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులకు ప్రస్తుతం ఏ విధంగానైతే 'ఇంటిగ్రేటెడ్ ÷నాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' ద్వారా జీతాలు అందుతున్నాయో, అదే విధానాన్ని కాంట్రాక్ట్ సిబ్బందికి కూడా వర్తింపజేస్తున్నారు. దీని కోసం ఇప్పటికే అన్ని జిల్లాల అధికారులు సిబ్బంది ఆధార్ కార్డులను వారి బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసే ప్రక్రియను పూర్తి చేశారు. ఉన్నతాధికారులకు ఇందుకు సంబంధించిన డేటాను కూడా పంపడం జరిగింది. ముఖ్యంగా మున్సిపాలిటీల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, టెక్నికల్ వర్కర్లు గతంలో అనేక కష్టాలు పడేవారు. స్థానిక పన్నులు వసూలైతేనే జీతాలు ఇస్తామనే నిబంధనలతో అధికారులు వారిపై ఒత్తిడి తెచ్చేవారు. టా÷-గ్గ÷ట్లు పూర్తికాకపోతే నెలల తరబడి వేతనాలు ఆగిపోయేవి. దీంతో కార్మికులు తమ నిత్యవసరాల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పులపాలయ్యేవారు. ఇప్పుడు ప్రభుత్వం నేరుగా నిధులు విడుదల చేయనుండటంతో, పన్నుల వసూళ్లతో సంబంధం లేకుండా ప్రతి నెలా ఒకటో తేదీనే జీతం వచ్చే అవకాశం ఏర్పడింది.

## కొత్తగా నమోదు చేసుకున్న రైతులకు ఊరట

### వారికి కూడా రైతుభరోసాకు ప్రభుత్వం సానుకూలం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలోని కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులకు రేవంత్ సర్కార్ భారీ ఊరటనిచ్చింది. ఇప్పటివరకు పాత లబ్దిదారులకే పరిమితమైన రైతు భరోసా పథకాన్ని, కొత్తగా భూములు కొనుగోలు చేసి పట్టా పొందిన రైతులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా పట్టా పొందిన సుమారు 85 వేల మంది రైతులు ఉన్నారని అంచనా వేయగా, వారిలో ఇప్పటికే 62 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ ప్రస్తుతం క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. రైతుల అర్హత, భూమి వివరాలు, పట్టాదారుల నిజానిజాలను నిర్ధారించిన తర్వాత వారం, పది రోజుల్లో తుది జాబితాను సిద్ధం చేయనున్నారు. అర్హులుగా తేలిన కొత్త రైతులకు ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీల మధ్య యాసంగి రెండో విడత రైతు భరోసా నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ఈ సీజన్‌లో సుమారు రూ. 9,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత వానాకాలం సీజన్‌లో లబ్ది పొందిన ప్రతి రైతుకు, ఈ యాసంగిలో కూడా ఎటువంటి కోతలు లేకుండా పూర్తిస్థాయి పెట్టుబడి సాయం అందనుంది.

## ఆరు గ్యారెంటీలపై నిలదీయండి: రామ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో 6 గ్యారంటీల అమలులో అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిపై నిరసన తెలుపుతూ నిలదీయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.రామచందర్‌రావు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ముందుగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లయినా ఇంతవరకు అమలు చేయకుండా మోసం చేస్తుందని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో బూత్ స్థాయి కార్యకర్తలు బీఎల్‌వోలతో కలిసి ఇంటింటికి వెళ్లి బోగస్ ఓటర్లను ఏరి వేయడంలో సహకరించాలన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు రాబోయే రోజుల్లో ఎప్పుడైనా వచ్చే అవకాశమున్నందున పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## అమరావతి బిల్లును స్వాగతించిన మంత్రి పొన్నం

### తెలంగాణ హామీలు అమలు చేయాలని డిమాండ్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపారు. రాజధాని నిర్మాణం ద్వారా ఎపి పురోగమించాలని ఆకాంక్షించారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం వంటి హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

## రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

### 5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర

### ప్రభుత్వ తీఈరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 2-4-2026


# పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా శ్మశానవాటికలలో సౌకర్యాలు కరువు




**గండిపేట(క్రైం మిర్రర్):** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు ప్రజలతో ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా బుధవారం మర్రిచెట్టు దగ్గరలో ఉన్న శ్మశానవాటిక పరిసర ప్రాంతాలలో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం పర్యటించారు. ఈ సందర్భంగా మణికొండ జాగీరు గతంలో ఉన్న మూడు వేల జనాభాకు అనుకూలంగా శ్మశానావాటికను ఉపయోగించే వారని స్థానికులు చెబుతున్నారు. అప్పుడు సమకూర్చిన ఒకే ఒక వైకుంఠ యాత్ర వాహనం ఇప్పటికీ చలామణి అవుతుందన్నారు. అలాగే అప్పుడు ఉన్న రెండు శ్మశాన దహనకాండ చితిలు ఇప్పటికి చలామణి అవుతున్నాయన్నారు. మణికొండ మున్సిపల్ కౌన్సిల్‌పరిధిలో జనాభా మూడు లక్షలకు చేరినను దహనకాండ చితిలు, వైకుంఠ యాత్ర వాహనాలు పెరుగుదలకు నోచుకోలేదని అందుకు స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురై దహన సంస్కారాల నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్లడం జరుగుతుందని స్థానికులు మొరపెట్టుకుంటున్నారన్నారు. ప్రస్తుత తరుణంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా పరివర్తన చెందిన దరిమిలా ప్రజలు దహన ఖండ నిమిత్తం చుట్టూ పక్కల నుంచి ఇక్కడకు వచ్చే వారి సంఖ్య పెరుగుతుందని ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోని అందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజా సౌకర్యార్థం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్,బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, విజయలక్ష్మి, మొహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతీ విద్యాపీఠం పదవ తరగతి విద్యార్థుల అపూర్వ కలయిక



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరులోని శ్రీ సరస్వతీ విద్యాపీఠంలో విద్యాభ్యాసం చేసిన 2000-01 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అజీజ్‌నగర్‌లోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన ఈ వేడుకల్లో 32 మంది ఆచార్యులు, 93 మంది విద్యార్థులు పాల్గొని గత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ విద్యాపీఠంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారు. ఈ వేడుకల్లో బసగళ్ల శ్రీనివాస్ గౌడ్, శేరి ఆంజనేయులుయాదవ్, తోక మురళీగౌడ్, నల్లొళ్ల కిరణ్‌కుమార్, కుండె శ్రీశైలంయాదవ్, చెన్నా మహేందర్, ప్రతాప్‌గౌడ్, తిరుపతిగౌడ్, జయ, శర్మిల, రాధిక, నాగస్వేత, సంధ్యా రాగి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ శాస్త్రీపురంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను హైడ్రా అధికారులు బుధవారం కూల్చివేశారు. సర్వే నెంబర్ 134/20లో 6500 గజాల పార్కు స్థలం ఉంది. దీనిని కొందరు నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్లుగా చేసి అమ్మిసొమ్ము చేసుకుంటున్నారు. స్థానికుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు బుధవారం తెల్లవారుజాము నుంచే భారీ పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేత్తలు చేపట్టారు. మూడు, నాలుగు అంతస్తులున్న భవనాలను సైతం నెలమట్టం చేశారు. సుమారు 30 కోట్ల రూపాయల విలువ చేసే స్థలాన్ని హైడ్రా కాపాడింది.






## డీసీఎం డ్రైవర్‌ను బెదిరించి సెల్‌ఫోన్ ఎత్తుకెళ్లిన నిందితుల అరెస్టు

**గండిపేట(క్రైం మిర్రర్):** డీసీఎం డ్రైవర్‌ను బెదిరించి అతడి సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లిన ఇద్దరు నిందితులను అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 31వ తేదీన రాత్రి 10 గంటల సమయంలో శంషాబాద్‌కు చెందిన వినోద్ కోల్ డీసీఎం వాహనం టిఎస్12యూడి1176ను తీసుకోని బాలాపూర్ నుంచి శంషాబాద్ వైపు వెళ్తున్నాడు. అత్తాపూర్‌లోని పివిఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నెంబర్ 173 సమీపంలోకి చేరుకోగానే ఏపి12పి0093 నెంబర్ గల మోటర్ సైకిల్‌పై ఇద్దరు వ్యక్తులు వచ్చి అతని డీసీఎం వాహనాన్ని అడ్డగించారన్నారు. అక్రమంగా నిర్భంధించి దాడి చేస్తామని బెదిరించి 20 వేల నగదు డిమాండ్ చేశారన్నారు. ఈ విషయం గురించి తన వాహన యజమానితో ఫోన్‌లో మాట్లాడుతుండగా నిందితులు ఫోన్‌ను బలవంతంగా లాక్కోని అక్కడి నుంచి పారిపోయారన్నారు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితులు కాలాపత్తర్‌కు చెందిన ఆల్ మొహమ్మద్ సాహిల్(21), మహ్మద్ ఆమీనుద్దీన్(22)లుగా గుర్తించారు. ఈ మేరకు ఇద్దరు నిందితులను అత్తాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకోని రిమాండ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అత్తాపూర్ సర్కిల్ ఆస్తిపన్నులో 44.26 కోట్ల వసూలు: డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్--20 కార్యాలయం ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025--26లో ఆస్తిపన్ను రూపాయలు 44.26 కోట్ల వసూలు సాధించిందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2024--25లో రూపాయలు 40.14 కోట్ల వసూళ్లు జరిగిందని గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత సంవత్సరంలో రూపాయలు 4.12 కోట్ల(సుమారు 10 శాతం) పెరుగుదల నమోదైందన్నారు. అలాగే 31--3--2026 తేదీ ఒక్క రోజులోనే రూపాయలు 3.54 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయడం జరిగిందన్నారు. ఆస్తిపన్ను చెల్లించిన అత్తాపూర్ సర్కిల్ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే వసూళ్లలో సహకరించిన ఏఎంసీలు, టీఐలు, బీసీలు, ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026--27లో ఏప్రిల్ 1 నుంచి 30వ తేదీ వరకు ప్రభుత్వం ఐదు శాతం రాయితీ కల్పించిందన్నారు. ఈ రాయితీ ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన చెల్లింపుదారులకు మాత్రమే వర్తిస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తెల్లాపూర్‌లో అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01:** విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో తెల్లాపూర్‌లో ఘనంగా నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి పాదసేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ పడి పూజ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఎంతో వైభవంగా జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం సభ్యులు ప్రభు చారి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ భూచి రెడ్డి, మాజీ కౌన్సిలర్ కంజర్ల శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, భక్తులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## నంది అవార్డు అందుకున్న సింగరేణి సెక్యూరిటీ గార్డ్




**మందమర్రి టౌన్ ఏప్రిల్ 01 క్రైమ్ మిర్రర్;**

హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాజు గాన సభ లో కళా సుబ్బారావు గారి వేదికలో గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్ అండ్ యోగా ఎడ్యుకేషనల్ అకాడమీ తెలంగాణ భాషా సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో మందమర్రి ఎస్ అండ్ పి సి విభాగంలో సీనియర్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న కే.ఆర్.సంపత్ మిస్ తెలంగాణ చేతుల మీదుగా బంగారు నంది అవార్డు ఉగాది పురస్కారాన్ని అందుకోవడం జరిగిందనీ అన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణ ఇలాంటి అవార్డులు ఎన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి కళాకారులని వెలికి తీయడమే నా ధ్యేయమని కల కోసం పాటుపడే వ్యక్తులకు ఇది ఒక ఉదాహరణ అని వివరించారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.


9393929595

## జర్నలిస్ట్ మేకల శివతేజ-వైష్ణవి వివాహ వేడుకల్లో పాల్గొన్నా కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01::** పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన జర్నలిస్ట్ మేకల శివతేజ వివాహం వైష్ణవితో బుధవారం సాంప్రదాయ వైభవంగా ఘనంగా జరిగింది. వేద మంత్రోచ్చారణల మధ్య, మంగళ వాయిద్యాల నడుమ, పెద్దల ఆశీస్సులతో ఈ కల్యాణ మహోత్సవం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. ఈ శుభకార్యానికి కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు హాజరై, వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలకు బంధుమిత్రులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, నూతన దంపతులను ఆశీర్వదించారు. సాంప్రదాయ పద్ధతిలో జరిగిన ఈ వివాహం ఆధ్యాత్మికత, ఆనందం, కుటుంబ బంధాల సమ్మేళనంగా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# చౌటుప్పల్ కోర్టు నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం




**చౌటుప్పల్,ఏప్రిల్ 01,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు చెన్నూరి రాధా కిషన్ రావు, కానుగుల వెంకటయ్య అధ్యక్షతన నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తాడూరు పరమేష్ మాట్లాడుతూ... భవిష్యత్తులో చౌటుప్పల్ పట్టణంలో మరో అడిషనల్ కోర్టు మరియు సబ్ కోర్టు అదేవిధంగా కోర్టులకు కావలసిన శాశ్వత భవన నిర్మాణం కొరకు నూతన పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. అదేవిధంగా అడ్వకేట్ ఫెటర్నిటీ కోసం కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా పిట్టల బిక్షమయ్య , సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ, లైబ్రరీ సెక్రెటరీగా నర్రి స్వామి,స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా దేశ గోని శ్రీశైలం , మహిళ ప్రతినిధి నకరికంటి జ్యోతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ఎండి. ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్ లు మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాల్యశీ వెంకటాచలం వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు .ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ఉడుగు శ్రీనివాస్, ఎలమొని శ్రీనివాస్, ఎన్నికల అధికారులు సిహెచ్ రాధాకృష్ణ రావు, కానుగు వెంకటయ్య, న్యాయవాదులు రాపోలు వేణు, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, జెల్ల రమేష్, బడుగు శ్రీకాంత్, జక్కర్తి శేఖర్, దాచేపల్లి చంద్రబాబు, బొంగు గోపాల్, రిక్కల సుధాకర్ రెడ్డి, కట్టెల లింగస్వామి,అవ్వారు చేతన్, పాల పరమేష్, సిహెచ్ జంగయ్య, జె .శ్రీశైలం,భరత్ కుమార్, అయితేగొని శ్రీకాంత్, మల్లికార్జున్, విజయ్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆందోళనలు

**మందమర్రి, ఏప్రిల్ 1 (క్రైమ్ మిర్రర్) :** కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నూతన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో మందమర్రి ఏరియాలోని గనుల వద్ద కార్మికులు బుధవారం నిరసనలు చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి, నల్లజెండాలు, ప్లకార్డులతో తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు.కేకే--5 గనిపై జరిగిన కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్. వెంకటస్వామి మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికుల చట్టపరమైన హక్కులు దెబ్బతింటాయని అన్నారు. అన్ని కార్మిక సంఘాలు ఏకమై వ్యతిరేకించాలని, అవసరమైతే నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకుని కేంద్రానికి తెలియజేయాలని కోరారు. కార్మికులకు నష్టం కలిగించే విధానాలను వ్యతిరేకించడంలో కొన్ని సంఘాలు వెనుకడుగు వేయడం సరైంది కాదన్నారు.వివిధ గనుల కార్మికులు నిరసనల్లో పాల్గొన్నారు.

# మంచిర్యాల పోలీస్ స్టేషన్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ

### ప్రజా ఫిర్యాదులపై తక్షణ స్పందనకు ఆదేశాలు



**మంచిర్యాల, ఏప్రిల్ 1 (క్రైమ్ మిర్రర్) :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించి, సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు.మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోదరావులకు ప్రత్యేక సూచనలు చేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరిగే విధంగా సేవలు అందించాలని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంతో తీసుకుని ఆలస్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం రామకృష్ణాపూర్ నుంచి మంచిర్యాల వైపు వచ్చే రహదారిలోని ఏసీసీ సమీప బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని కమిషనర్ పరిశీలించారు. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను గుర్తించి, నివారణ చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రహదారి భద్రతను మెరుగుపరచడానికి తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలను తగ్గించాలని ఆదేశించారు.ప్రజల ప్రాణ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి



**చౌటుప్పల్, ఏప్రిల్ 1,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" వార్డు సభల నిర్వహణ లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు గురువారం ఉదయం 10:00 గంటలకు చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలో సూచించిన అన్ని వార్డులలో వార్డు సభలు నిర్వహించబడతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పత్రికకు ఇచ్చిన ఓ ప్రకటన ద్వారా మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి తెలిపారు. వీటిలోని ముఖ్య అంశాలను ఆయన వివరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రస్తుత సంక్షేమ పథకాలు మరియు కొత్తగా ప్రవేశ పెట్టబోయే పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించబడుతుంది.వార్డులలోని స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కార దిశగా విన్నపాలను స్వీకరించి నమోదు చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమం సంబంధిత వార్డు కౌన్సిలర్ల అధ్యక్షతన నిర్వహించబడుతుంది. కావున, చౌటుప్పల పట్టణ ప్రజలందరూ ఈ వార్డు సభలకు పెద్ద ఎత్తున హాజరై, తమ వార్డుల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# నర్సాపూర్ బివిఆర్ఐటిలో 29వ వార్షికోత్సవ వేడుకలు






**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01:** నర్సాపూర్‌లోని బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో 29వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. గ్రీన్ క్యాంపస్ వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే స్వాగతం పలికి వార్షిక నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల సాధించిన ప్రగతి, విద్యార్థుల ప్రతిభ, 100 శాతం ప్లేస్‌మెంట్ వంటి అంశాలను వివరించారు. ముఖ్య అతిథిగా ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్ హెడ్ శ్రీ సురేష్ నర్రా హాజరై "తృష్ణ" ప్రాజెక్ట్ ఎక్స్‌పో, "లేఖిని" కార్యక్రమాలను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. విద్యార్థులు నైపుణ్యాలు, క్రమశిక్షణను పెంపొందించుకోవాలని సూచించారు. విశిష్ట అతిథిగా విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ శ్రీ రవి చంద్రన్ రాజగోపాల్ పాల్గొని విద్యార్థులను నాయకత్వ లక్ష్యాల వైపు ప్రేరేపించారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పొందిన అధ్యాపకులను సన్మానించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, సంగీత ప్రదర్శనలతో ఆకట్టుకోగా, క్రీడలు మరియు విద్యా రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కళాశాల డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ, సంస్థ చైర్మన్ శ్రీ కె.వి. విష్ణు రాజు ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. 100 శాతం ప్లేస్‌మెంట్ సాధన వెనుక యాజమాన్య కృషి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భోజన ఏర్పాట్లు చేశారు. కళాశాల మేనేజర్ బి. బాపి రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టి.ఎల్.ఎన్. సురేష్ పర్యవేక్షణలో వేడుకలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

# చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అవకతవకలు

### ఎన్నికల అధికారులు అమ్ముడుపోయారని ఫిర్యాదు...

### బార్ అసోసియేషన్ ఎన్నికను రద్దు చేయాలి...

### న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి



**చౌటుప్పల్, ఏప్రిల్ 01, క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ కు ఈనెల 26న జరిగిన ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి ఆరోపించారు. ఎన్నికల అధికారులు కానుగుల వెంకటయ్య, సిహెచ్ రాధా కిషన్ రావు లు అమ్ముడుపోయారని ఆరోపిస్తూ న్యాయవాదులు వాకిటి నరసింహారెడ్డి, పాల పరమేష్, ఏ రంగారెడ్డిలు బుధవారం తెలంగాణ బార్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన కానుగుల వెంకటయ్య, సిహెచ్ రాధా కిషన్ రావులు రెండు బ్యాలెట్ బుక్కులను ప్రింట్ చేయించి, సంతకాలు సైతం పెట్టి, ఒక బ్యాలెట్ బుక్కును ఒక వర్గం వారికి ఇచ్చి సహకరించారని ఆరోపించారు. ఒక న్యాయవాది వద్ద డమ్మీ బ్యాలెట్ పేపర్ దొరకడం, అందులో స్వస్తిక్ గుర్తు ఉండడంతో తమకు అనుమానం వచ్చిందని న్యాయవాది వాకిటి నరసింహారెడ్డి స్పష్టం చేశారు. తాము వెంటనే ఎన్నికల అధికారులను సంప్రదించి, ఒక అధికారి సంతకం మాత్రమే ఉంది, రెండో అధికారి సంతకం పెట్టాలని, బయట నుంచి వచ్చే బ్యాలెట్ పేపర్లను ఆపవచ్చని చెప్పినా, వారు తమ మాటను లెక్క చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఓటరు తన నడుము వద్ద సెల్ ఫోన్ పెట్టుకోవడం, అది వీడియో కాల్ ఆన్ లో ఉండడం గమనించి, ఆ ఫోన్లో ఎన్నికల అధికారికి ఇవ్వగా, సీజ్ చేయకుండానే తిరిగి అతనికి ఇచ్చారని పేర్కొన్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు సమయంలో స్వస్తిక్ గుర్తులు వేరువేరుగా ఉండటం, ఇంకు డిఫరెంట్ గా ఉండటం, బ్యాలెట్ పేపర్లు ఎక్కువగా ముడతలు పడటం గమనించి తాము అభ్యంతరం వ్యక్తం చేసి, రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు. బ్యాలెట్ పేపర్లు, స్వస్తిక్ గుర్తులు, ఇంకు ప్యాడ్ లను సీజ్ చేయాలని కోరమన్నారు. ఎన్నికల అధికారులు తమ ఫిర్యాదును తీసుకోలేదని, మెటీరియల్ ను సైతం సీజ్ చేయకుండా వదిలేశారన్నారు. దీంతో ఎన్నికల అధికారులు అమ్ముడుపోయినట్టు ధృవపడినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల అధికారులు తమ బండారం బయటపడుతుందనే మెటీరియల్ ను సీజ్ చేయలేదని వారు పేర్కొన్నారు. తెలంగాణ బార్ కౌన్సిల్ కు ఫిర్యాదు చేస్తూ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికను రద్దుచేసి, మరల ఎన్నికలు జరపాలని, ఎన్నికల అధికారులైన కానుగుల వెంకటయ్య, సిహెచ్ రాధా కిషన్ రావులపై విచారణ జరిపి, వారిని బార్ కౌన్సిల్ నుంచి తొలగించాలని వాకిటి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు.

# సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పేదలకు ఒక వరం లాంటిది

### కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిది అని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు సూచించారు. కుల్కచర్ల మండల కేంద్రంలో సోమవారం పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పి రామ్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కుల్కచర్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 49 మంది లబ్ధిదారులకు 12 లక్షల 41 వేల రూపాయల చెక్కులను నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ పాంబండ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, పీరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, బండవెల్లికి చెర్ల సర్పంచ్ శ్రీనివాస్, కామన్ పల్లి సర్పంచ్ సత్యమ్మ వెంకటయ్య, ఇప్పాయిపల్లి గ్రామ సర్పంచ్ ఎర్రం పోటి మల్లేష్, చరి ముందల తండా సర్పంచ్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగు వెంకటయ్య, కుల్కచర్ల మాజీ ఎంపీటీసీ సెల్మిళా ఆనందం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారిని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలంలో పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపటి అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్ సన్మానించారు.కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలను వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆకస్మితికంగా తనిఖీ చేశారు. చౌడపూర్ మండల కేంద్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని చౌడపూర్ మండల ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌడపూర్ గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్

**చౌటుప్పల్, ఏప్రిల్ 1, క్రైమ్ మిర్రర్:** "ప్రజా పాలన – ప్రగతి నివేదిక "లో భాగంగా బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని మార్కండేయ గుడి ఆవరణలో మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు పర్యవేక్షణలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ వినయ్ కుమార్, డివిజన్ డిప్యూటీ అధికారిని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ యశోద,కౌన్సిలర్ దేప రమ్య రాజు లు పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ క్యాంపు పోర్టబుల్ ఎక్స్రే మిషన్ ద్వారా సమస్య ఉన్న వారందరికీ ఉచితంగా ఎక్స్రే తీశారు.బీపీ, షుగర్, కాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ మందులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ పావని మాట్లాడుతూ... ఇటువంటి క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని.... "ఆరోగ్యమే – మహాభాగ్యం" అని అందరు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే వైద్యులని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ డివిజన్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.యశోద, టీబీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ . వంశి క్రిష్ణ, భువనగిరి డివిజన్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. సుమన్ కళ్యాణ్, డాక్టర్. జయంత్, ప్రణతి లక్ష్మి,పద్మ, సత్యనారాయణ, టీబీ సూపెర్వైసోర్స్ శ్రీనివాస్ రెడ్డి, సైదులు, లాబ్ టెక్నీషియన్, ఎక్స్రే టెక్నీషియన్,ఆశలు పాల్గొన్నారు.



# నలంద కళాశాలలో ఘనంగా సిగ్నేచర్ డే

**చౌటుప్పల్,ఏప్రిల్ 1, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు బుధవారం ఘనంగా సిగ్నేచర్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులంతా కలిసి జ్ఞాపకాల సంతకం నిర్వహించారు. విద్యార్థులు తమ మూడు సంవత్సరాల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల మేనేజ్మెంట్ అధ్యాపకులు స్నేహం విలువను తెలియజేశారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అందుకు అవసరమయ్యే అన్ని సలహాలు సూచనలను నలంద డిగ్రీ కాలేజ్ అందిస్తుందని వారన్నారు. విద్యార్థి జీవిత ప్రయాణంలో ఒక స్టేజ్ మారాలంటే ఒక స్టేజి దిగాల్సి ఉంటుంది. కాబట్టి బాధ కలిగిన కూడ కళాశాలను వదిలి వెళ్ళక తప్పదన్నారు.కాబట్టి దీన్ని జీవితంలో ఎదగడానికి మొదటి మెట్టుగా భావించి విద్యార్థులు భవిష్యత్తు జీవితాన్ని నిర్దేశించుకుని సరైన మార్గంలో వెళ్లాలని వారన్నారు. విద్యార్థులు ఒకరి సంతకలను ఒకరు సేకరించుకొని, దుఃఖంతో వీడ్కోలు చెప్పుకున్నారు.

# చౌడపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పర్యటన

## పాఠశాలలను అంగన్వాడి సెంటర్లకు రేషన్ షాపులను ఆకస్మికతనికి





**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి బుధవారం పర్యటించారు.చౌడపూర్ మండల కేంద్రంలోని పాఠశాలలను అంగన్వాడి సెంటర్లను రేషన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.చౌడాపూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి ఫర్టిలైజర్ దుకాణం, గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యవసర సరకుల అమ్మక కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్ర సందర్శనతోపాటు వివిధ నిర్మాణ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు.పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) ప్రత్యేక తరగతిలో ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులందరికీ ప్రతి సబ్జెక్టు పైన పూర్తి పట్టును సాధించేలా విద్యాబోధన చేయాలన్నారు. ముఖ్యమైన ప్రశ్నలకు తర్ఫీదు ఇస్తూనే, గత సంవత్సరం వచ్చిన ప్రశ్నాపత్రాలకు సమాధానాలు విద్యార్థుల ద్వారా రాబట్టే విధంగా విద్యాబోధన చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పాఠశాలలలో ఇప్పటికే జాతీయ ఉపాధి హామీ కింద మంజూరైన కిచెన్ షెడ్, బాత్ రూమ్ లను వెంటనే నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనానికి సంబంధించిన వంటలను పరిశీలించి, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని టీచర్ కు సూచించారు.గర్భిణి, బాలింతల వివరాలపై ఆరా తీస్తూ బాలామృతం అందరికీ ఇవ్వాలని సూచిస్తూ స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా సామ్ మామ్ పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పౌష్టిక ఆహారాన్ని అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీకి కలెక్టర్ సూచించారు.ఇళ్ల నిర్మాణాల్లో ఏమైనా సాంకేతిక సమస్యల ఉంటే సరిచేసి లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.ముందుగా ఫర్టిలైజర్, రేషన్ డీలర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసి డీలర్ల వద్ద ఉన్న స్టాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. డీలర్ల వద్ద ఎరువులు పూర్తిగా అయిపోక ముందే ముందస్తుగా ఇండెంట్ పెట్టి యూరియాను తెప్పించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ పర్యటనలో జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం, చౌడపూర్ మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సోమలింగం, ఎంఇఓ రామచందర్, చౌడపూర్ గ్రామ సర్పంచ్ నవీన్ తదితరులు ఉన్నారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సిఐటియు ఆందోళన



**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01:** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఫ్రీడమ్ పార్క్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏప్రిల్ 1న బ్లాక్ డేగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను నేటి నుంచి అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ఏకపక్షంగా చట్టసభల్లో ఆమోదించి అమలుకు తీసుకువచ్చిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం నియంతృత్వ పద్ధతుల్లో పరిపాలన కొనసాగిస్తూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మిక హక్కులను కాపాడుకోవాలంటే పోరాటాల ద్వారానే కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రభాకర్, స్వామి, వీరేష్, గోపాల్, సతీష్, శ్రీనివాస్ దత్తు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో వికారాబాద్ విద్యుత్ కార్మికుల నిరసన కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** టిజిఎల్ పిడిసిఎల్ పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యల కొరకు నేడు నేడు నేడు చలో వికారాబాద్ జిల్లా కార్మికులు టీజీఎస్పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం 10 గంటలకు లంచ్ అవర్ ధర్నా కార్యక్రమానికి కార్మికులందరూ ఆర్టిజన్ కార్మికులు, మీటర్ రీడర్లు,బిల్ కలెక్టర్స్,పీస్ రేట్ కార్మికులు,పిఏ లు,ఎస్పిఎం, అన్మాండ్, టిఆర్ఈ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నాయకులు తెలిపారు.వివిధ యూనియన్లకు చెందిన ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ)గా ఏర్పడిన మన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసన వ్యక్తం చేయాలని కన్వర్షన్ విధానం ద్వారా మనందరికీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి పూర్తి స్థాయి ప్రభుత్వ ఉద్యోగ హోదా కల్పించాలని మన డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి అలాగే వేతన సవరణలు చేపట్టి, ఏపీఎస్ఈబి నిబంధనలు అమలు చేయాలని, మన విద్యా అర్హతలకు అనుగుణంగా పోస్టులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మన నినాదాన్ని ఇటు అధికారులకు అటు ప్రభుత్వానికి వినిపించాలి తెలిపారు.ఏప్రిల్ 2న సర్కిల్ కార్యాలయాల వద్ద వంటా-వార్పు, ఏప్రిల్ 4న పాల్వంచ కేటీపీస్ వద్ద, ఏప్రిల్ 7న వరంగల్‌లోని విద్యుత్ భవన్ వద్ద మహాధర్నా, ఉంటుందని,ఏప్రిల్ 7లోగా ప్రభుత్వం స్పందించకపోతే, ఏప్రిల్ 8 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా "కరెంటోళ్ల సమ్మె" సెక్షన్ డివిజన్ సర్కిల్ కార్మికులందరూ తప్పకుండా హాజరు కావాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సాయిల్ అన్న గారు జెఎసి జిల్లా నాయకులు మహేష్ బాలరాజ్ సుభాన్ వెంకటయ్య రామాంజనేయులు నర్సింలుచుక్కయ్య శేఖర్ సలిం వివిధ సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ధరిత్రినీ కాపాడుకోవడం ప్రజలందరి హక్కు

## ధరిత్రి దినోత్సవ సదస్సు కరపత్ర ఆవిష్కరణ



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలో ధరిత్రి దినోత్సవ సదస్సు కరపత్రాలను అటవీ శాఖ డివిజనల్ నల్గొండ అధికారి వై శ్రీనివాస్ ఆవిష్కరించి మాట్లాడారు ,దరిత్రిని కాపాడుకోవడం ప్రజల అందరి బాధ్యత అని అన్నారు. ఈ నెల 22న ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా కేంద్రంలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం నిర్వహించే సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు .భూమిని కాపాడుకోవాలంటే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా కాలుష్య కారకాలను వాడకుండా ఉండాలని ఆయన సూచించారు. మొక్కలు నాటి భూమిని కాపాడాల్సిన బాధ్యత మానవాళి పై ఉందని,ఇండియన్ ఎన్విరాన్మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ అన్నారు. నల్లగొండలో జరిగే ధరిత్రి సదస్సును ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు.డాక్టర్ తోట నరసింహా చారి, ఎండి అఫీస్ ఖాన్ ఫారెస్ట్ రేంజ్ అధికారి మునుగోడు, ఎస్ సుచరిత డిప్యూటీ రేంజ్ అధికారి , ఎం రాములు డిప్యూటీ రేంజ్ అధికారి, బి అఖిలేష్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి,జిట్టగోని వెంకటేశం, గుర్రాల పరమేష్, పందుల బిక్షం, జర్నలిస్టు నాయకులు ఐతరాజు సత్యం, ఉదయ్, లావణ్య, చందన, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన -ప్రగతి నివేదిక ను సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో బి.సందీప్ కుమార్



**చౌటుప్పల్,ఏప్రిల్ 01,క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు గురువారం అన్ని గ్రామాలలో "ప్రజా పాలన -ప్రగతి నివేదిక" కార్యక్రమాన్ని చౌటుప్పల్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం 10 గంటల నుండి గ్రామసభలను ఆయా గ్రామ సర్పంచ్ల అధ్యక్షతన నిర్వహించబడుతుందని బుధవారం ఎంపీడీవో బి సందీప్ కుమార్ తెలిపారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో లో భాగంగా ఈ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, కొత్త పథకాలను ప్రజలకు తెలియపరచడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా నమోదు చేయడం జరుగుతుందన్నారు. కావున గ్రామ సభలకు ఆయా గ్రామలలో ప్రజలందరూ హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# వడ్డేపల్లి ఘటనను ఖండించిన పాస్టర్ల కమిటీ నేతలు

## పటాన్ చెరు నియోజకవర్గ పాస్టర్ల కమిటీ అధ్యక్షులు వేలేటి ప్రశాంత్

## లీగల్ ఇన్చార్జి అడ్వకేట్ ఆర్తి



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01:** పటాన్ చెరు నియోజకవర్గ పాస్టర్ల కమిటీ అధ్యక్షుడు వేలేటి ప్రశాంత్, లీగల్ అడ్వకేట్ ఆర్తి మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామంలో ఆదివారం క్రైస్తవులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి తన మతాన్ని స్వేచ్ఛగా ఆచరించుకునే, ప్రచారం చేసుకునే హక్కు ఉందని తెలిపారు. క్రైస్తవులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, అవసరమైతే అన్ని సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. "క్రైస్తవులు నిద్రపోతున్న సింహాల్లాంటి వారు... మా జోలికి వస్తే ఖబర్దార్" అని గట్టిగా హెచ్చరించారు. ఈ ఘటనపై హత్నూర ఎస్సై శ్రీధర్‌ను వివరణ కోరగా, దాడి చేసిన వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. తమ పరిధిలో ఎక్కడైనా ఇలాంటి ఘటనలు జరిగితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు క్రిస్టియన్ పాస్టర్స్ నియోజకవర్గ అధ్యక్షుడు వేలేటి ప్రశాంత్, లీగల్ ఇంచార్జ్ అడ్వకేట్ ఆర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్, జనరల్ సెక్రటరీ జోసెఫ్, పాస్టర్లు అబ్రహం, డేవిడ్, డానియల్, శ్యాంబాబు, యూత్ కోఆర్డినేటర్ బి.ఎస్.పీ ఇంచార్జ్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. దాదాపు 100 మంది పాస్టర్లు మరియు క్రైస్తవులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



# బొల్లారంలో సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహణ

**మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేకి పోరాటాల ద్వారానే బుద్ధి చెప్పాలి: కే రాజయ్య**

**పటాన్ చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01:** వివిధ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు బొల్లారంలో సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నియంతృత్వ విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో ముందుకు సాగుతోందని, కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా చట్టాలను అమలు చేయడం దురదృష్టకరమని అన్నారు. కార్మికులు దేశవ్యాప్తంగా పోరాటాలు, సమ్మెలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తన నిర్ణయాలను వెనక్కి తీసుకోకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కార్మికులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, ముత్యాలు, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల ఫైలు అన్ని ఈ-ఆఫీస్ ద్వారానే

## జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**చౌటుప్పల్, ఏప్రిల్ 1,క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ కార్యకలాపాల ఫైలు ఆన్లైన్ లోనే వేగంగా ఫైళ్ళ పరిష్కారం చూపడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ఈ-ఆఫీస్ నిర్వహణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిపాలనలో మరింత వేగం, పారదర్శకత, పర్యవేక్షణ పెంచేందుకు అన్ని ప్రభుత్వ శాఖల్లో కార్యకలాపాలు ఆన్లైన్లోనే జరగాలని జిల్లా కలెక్టర్ అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. ఏప్రిల్'01-2026 నుండి అన్ని శాఖల్లో ప్రతి ఫైలును ఆన్లైన్లోనే నిర్వహించాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి విభాగం నుండి సాధారణ పరిపాలన వరకు అన్ని ఈ-ఆఫీస్ ద్వారానే ఫైళ్ల పరిష్కారం జరుగుతాయని అన్నారు. ఈ ఆఫీస్ తో ప్రభుత్వ అధికారులకు సులభంగా పనులు జరుగుతాయని,అలాగే వేగంగా ఫైళ్ళ కదలిక పూర్తవడంతోపాటు పారదర్శకత ఉంటుందన్నారు. కలెక్టరేట్ లోని ఏ.బి.సి.డి.ఈ,తదితర సెక్షన్ లోని అధికారులు సాధారణ పరిపాలనతో పాటు రెవెన్యూ, లా అండ్ ఆర్డర్, భూ సేకరణ, ప్రభుత్వ భూములు, కోర్టు కేసులు, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ శాఖలో సంబంధిత ఉద్యోగుల పేరుతోనే నేమ్ బెస్ట్ మెయిల్ ఐడి క్రియేట్ అవుతుందన్నారు. మెయిల్ ఐడి తోనే అధికారుల అన్ని విధులు ఆన్లైన్లో కొనసాగించాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు టోకెన్లు ఇవ్వడం జరిగిందని ఇకనుండి టోకెన్ల ద్వారానే ఈ సైన్ ద్వారానే ఫైళ్ళ పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. వీటితోపాటు జిల్లాలో ఆయా శాఖల పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పరిపాలన విధులకు సంబంధించినవి ఆ శాఖ విభాగాధిపతి నుంచి జిల్లా కలెక్టర్ కు చేరుతాయన్నారు. ఈ ఫైలు అన్ని దాదాపు ఆన్లైన్లోనే కలెక్టర్ వద్దకు చేరుతాయని కలెక్టర్ ఆ ఫైలను పరిశీలించి తదుపరి చర్యలకై పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. భూభారతి, ప్రజా పాలన తదితర దరఖాస్తుల పరిష్కారం ఆన్లైన్ ద్వారానే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. అనంతరం ఈ ఆఫీస్ నిర్వహణ పై అన్ని శాఖల అధికారులకు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ డిస్టిక్ మేనేజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఈ. డిస్టిక్ మేనేజర్ సాయి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ




**క్రైం మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి రాజా రత్నం కుల్కచర్ల మండలంలో రైతు సేవ కేంద్రాన్ని ఎరువుల డీలర్ల షాపులను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎరువులకు సంబంధించిన రికార్డులను బిల్లు బుక్కలను పరిశీలించి,యూరియా నిల్వలను తనిఖీ చేశారు. రైతులకి యూరియా అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. యూరియాను బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే అమ్మాలని, ఇందుకు గాను రైతులకి విస్తృతంగా అవగాహన కల్పించాలని షాపుల యజమానులను, అధికారులను ఆదేశించారు. రాబోయే వానకాలానికి సంబంధించిన విత్తనాలను సిద్ధం చేసుకొని నాణ్యమైన విత్తనాలు మాత్రమే అమ్మాలని సూచించారు. వరిలో ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇస్తున్న కారణంగా సన్న రకాలైన వరి విత్తనాలు రైతులకి అందుబాటులో ఉంచాలని వారు సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి వీరా స్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీమతి సురభి వాణి దేవి జన్మదిన వేడుకలు




**హైదరాబాద్ క్రైమ్ మిర్రర్ :** సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ మరియు శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ స్థాపకురాలు సురభి వాణి దేవి జన్మదినాన్ని కళాశాల ప్రాంగణంలో ఘనంగా, కళాత్మకంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సురభి అజిత మరియు విద్యార్థులు కలిసి ఆమెకు నివాళిగా ప్రత్యేక కళా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్, ఫోటోగ్రఫీ విభాగాలకు చెందిన విద్యార్థుల సృజనాత్మక కళాఖండాలు ప్రదర్శించబడ్డాయి .విద్యార్థులు తమ కళారూపాల ద్వారా శ్రీమతి సురభి వాణి దేవికి6హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వాణి మేడమ్7 50 ఏళ్ల క్రిందటి పెయింటింగ్స్ ను మళ్ళీ కొత్తగా చిత్రీకరించారు . వాటిని వాణి మేడమ్ గారికి ఒక బహుమానం లా అందచేశారు. ఇవి మాత్రమే కాకుండా ~ూఅ ను ఉపయోగించి తన జీవిత చరిత్రను స్టోరీ బోర్డ్ రూపం లో తనకు బహుకరించారు విద్యార్థులు అందరు తమ తమ కలలను ప్రదర్శించి వాణి మేడమ్ గారికి పలు రకాల బహుమానాలను అందచేశారు. వారి కళాఖండాలు ఆమె పట్ల ఉన్న గౌరవం, అభిమానాన్ని ప్రతిబింబించాయి. వాటిని చూసి వాణి మేడమ్ గారు చాలా ఆనంద పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీమతి సురభి అజిత గారు విద్యార్థులను ఉత్తేజపరిచే ప్రసంగం చేస్తూ కళారంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రేరణనిచ్చారు. అనంతరం శ్రీమతి సురభి వాణి దేవి గారు మాట్లాడుతూ తన 35 ఏళ్ల కాలేజీ అనుభవం గుర్తుచేసుకుని చాలా ఆనంద పడ్డారు. విద్యార్థులు స్కెచ్చిన్ నుండి కొత్తగా వచ్చిన ~ూ× టెక్నాలజీ వరకు అన్ని రకాల కలలను చూపించినందుకు ఆనంద పడ్డారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను పెంపొందించుకుని, కృషితో ముందుకు సాగాలని, కళ మరియు ఫోటోగ్రఫీ రంగాలలో కొత్త ఆవిష్కరణలు చేయాలని సూచించారు. ఈ వేడుక ఆనందోత్సాహాలతో నిండిన వాతావరణంలో జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు మరియు కళాభిమానులు కలిసి ఆమె సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమం చివరలో శ్రీమతి సురభి వాణి దేవి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ముగిసింది.





# తుమ్మలూరులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక...!

## గ్రామంలో పర్యటించి పలు సమస్యలను గుర్తించిన అధికారులు



**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామపంచాయతీ పరిధిలో ప్రాజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి శ్రీమతి సుభాషిణి రెడ్డి (అడిషనల్ డీఆర్డీఓ) గ్రామాన్ని పర్యటించారు. సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని నర్సరీ, రహదారులు, టీకేపీ పనులు, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త వర్గీకరణ కేంద్రం, పిపివి, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల మరియు పీహెచ్సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)లను సమగ్రంగా పరిశీలించారు. ఇంటింటికి తిరిగి చెత్త సేకరణ గురించి అవగాహన కల్పించారు అనంతరం పీణూ, వీ=ూ ాతీఅంన్ఫ్ట్రఅ బిల్డింగ్ ,అతీవస్త్రం ఆఫీస్ నందు పెండింగ్ పనులు, సానిటేషన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు అవసరంమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓతో పాటు ఎంపీడీఓ శ్రీమతి శైలజా రెడ్డి, డీఎల్పీఓ శ్రీ సాంబి రెడ్డి, ఎంపీవో శ్రీ రవీందర్ రెడ్డి, ఏపీఓ పరిమళ, ఈసీ, టీఏలు మరియు పంచాయతీ కార్యదర్శి అలివేలు పాల్గొన్నారు.

# మంగళ్‌హాట్ గోదాముపై దాడి

## హోటళ్లకు చచ్చిన మేకల మాంసం

## కుళ్లిన పది టన్నుల మాంసం స్వాధీనం

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో కల్తీ మాంసం ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ టాస్క్‌ఫోర్స్, హెచ్-ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వ ఉంచిన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయటపడింది. ఈ దందా వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలలక సూత్రదారిగా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడు జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకలను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వచేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసాన్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఈ ఘటనలో సదరు గోదాములను సీజ్ చేసిన అధికారులు.. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరంలో వరుసగా బయటపడుతున్న ఇలాంటి కల్తీ దందాల పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట ఆహారం తినేటప్పుడు, మాంసం కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

క్రైమ్ THE మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 2-4-2026


# ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

## శారజీపేట ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ ..యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**చౌటుప్పల్,ఏప్రిల్ 01, క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.బుధవారం ఆలేరు మండలం శారజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డును పరిసరాలను, క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని , ప్రతిరోజూ శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించా రు.ఆసుపత్రి లో ఎంత మంది పనిచేస్తున్నారని,సిబ్బంది సంఖ్య, వారి హాజరు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి సిబ్బంది విధిగా విధులకు హాజరు నమోదు చేసుకుంటున్నారా లేదా అనే విషయాన్ని డైలీ అటెండెన్స్ లాగిన్ ద్వారా కలెక్టర్ పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.ప్రతి రోజు ఓపి కి వచ్చే రోగుల సంఖ్య, వారి వివరాలను ఎలా నమోదు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. రోగుల రిజిస్టర్‌ను సరిగా నిర్వహించాలనీ, ప్రతి రోగి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.ఆసుపత్రి లో అవసరమైన ఔషధాలు సరిపడా ఉన్నాయా లేదా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. రోగులకు అందిస్తున్న మందుల వివరాలను సక్రమంగా రికార్డు చేస్తున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి మనోహర్,వైద్యఅధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాణ్యత లేకుండా సీసీ రోడ్లు

**అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం**





**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 01:** హత్నూర మండలంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా జరుగుతున్నాయని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. గుత్తేదారులు ఇష్టానుసారంగా పనులు చేపడుతూ "రోడ్డు వేశామా... కమిషన్ ఇచ్చా మా... బిల్లు తీసుకున్నామా..." అన్నట్లుగా వ్యవహరి స్తున్నారని విమర్శిస్తున్నారు.ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద హత్నూర మండలానికి రూ.1.25 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారులు నిర్మించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ పనుల్లో నాణ్యతకు పూర్తిగా తిలోదకాలు ఇస్తున్నారని ప్రజలు అంటున్నారు. నాసిరకం ఇసుక వినియోగం, ఇసుక కంటే కంకర పొడి (డస్ట్) ఎక్కువగా వాడటం, తక్కువ గ్రేడ్ సిమెంట్ వినియోగించడం వంటి లోపాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు.ఒక్క లోడ్‌కు సుమారు 10 బస్తాల సిమెంట్ అవసరం ఉండగా కేవలం 5--6 బస్తాలతోనే పనులు పూర్తి చేస్తున్నారని పేర్కొంటున్నారు. అంతేకాకుండా నిర్మాణం అనంతరం కనీసం 10 రోజులపాటు చేయాల్సిన వాటర్ క్యూరింగ్ కూడా ఎక్కడా జరగడం లేదని తెలిపారు. దీంతో రోడ్లు కొద్ది రోజులకే పగుళ్లు పడటం, కంకర తేలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్సంటేజ్‌లకే ప్రాధాన్యత?నిబంధనల ప్రకారం రోడ్డు పనులకు ముందు గ్రామ పంచాయతీ తీర్మానం, పంచాయతీ రాజ్ శాఖ ూజు పరిశీలన, జియో ట్యాగింగ్, అంచనాలు సిద్ధం చేయడం వంటి ప్రక్రియలు పూర్తవ్వాలి. పనులు జరుగుతున్న సమయంలో ూజు లేదా వర్క్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ తప్పనిసరి.అయితే ప్రస్తుతం ఈ నియమాలు ఎక్కడా పాటించబడటం లేదని, అధికారులు కేవలం "పర్సంటేజ్‌ల" లెక్కలకే పరిమితమై నాణ్యతను పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నా రు.గ్రామీణ అభివృద్ధికి కీలకమైన రహదారుల నిర్మాణంలో ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పవని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు లేబర్ కోడ్ల అమలును నిరసిస్తూ కోకాపేట్ చౌరస్తా లో బ్లాక్ డే నిరసనలు



**గండిపేట(క్రైం మిర్రర్):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలుకు నిరసిస్తూ కోకాపేట్ చౌరస్తా లో ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ రాస్తారోకో నిర్వహించి కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, నార్సింగి జిహెచ్ఎంసి యూనియన్ అధ్యక్షులు మైపాల్ యాదవ్ కోకపేటలో ఫ్లిప్ కార్డ్ ప్రదర్శిస్తూ నిరసన తెలియజేస్తూ మాట్లాడుతూ కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లు-2022ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేసి హామీ ఇచ్చారు, తెలంగాణలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే కాకుండా చేతలలో కూడ అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానం చేస్తూ హామీ ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలనీ, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడంలో కార్మిక వర్గం అంతా ఐక్యంగా సిద్ధపడి ఉన్నారని హెచ్చరించారు. హైదరాబాద్ నగర అభివృద్ధి పేరుతోటి మున్సిపాలిటీగా ఉన్నటువంటి ఏరియాలను జిహెచ్ఎంసి లో విలీనం చేసి కొన్ని నెలలు గడుస్తున్న కార్మికులకు జిహెచ్ఎంసి జీవోల ఆధారంగా వేతనాలు చెల్లించకుండా మున్సిపాలిటీ వేతనమే చెల్లిస్తున్నారన్నారు. వెంటనే కార్మికులందరికీ ఎప్పటినుండే కేజీహెచ్ఎంసి లో వి ల్లినమైందో ఆరోజు నుండి జిహెచ్ఎంసి వేతనం చెల్లించాలి ఇప్పటికే పలు మార్లు అధికారులను వినతిపత్రం రూపంలో మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అమలు చేయడల కార్మికులందరూ ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతారని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి జిహెచ్ఎంసి వర్కర్స్ యూనియన్ నాయకులు మైసమ్మ, లక్ష్మి, హైమ, ప్రతిభ, ఏందిరా, భాగ్య, నరసింహ, మాసయ్య, రాము, ఇబ్రాయిల్, యాదగిరి, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బుద్వేల్ లేబర్ అడ్డా వద్ద బిల్డింగ్ అదర్ కన్సర్టక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



గండిపేట(క్రైం మిర్రర్): కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నారు. చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బిల్డింగ్ అదర్ కన్స్టక్షన్ వర్క్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ లేబర్ అడ్డా వద్ద బ్లాక్ డే సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రామ్మోహన్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విధానాలను కార్మికునికి నష్టం చేసే విధంగా ఉన్న జీవోలను సవరించాలని12వ జీవోను సవరించాలని 29 చట్టాలను 4 కోడ్స్ గా విభజించి కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విధానానికి ఈరోజు బ్లాక్ డే నిర్వహించడం జరిగిందన్నారు. వెల్ఫేర్ బోర్డు లో ఉన్న డబ్బులను వృధా కాకుండా ఆరోగ్య రక్షణ పేరుతో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించి కార్మికుడి జీవితంతో చెలగాటమాడుతున్న ఈ ప్రైవేటు వ్యవస్థను ఎత్తివేయాలని ప్రవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు డబ్బులు ఇవ్వద్దని ప్రభుత్వాన్ని గతంలో జరిగిన విధంగా జరగకుండా ఉండాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రం తెచ్చిన 4 లేబర్ కొడులను అమలు చేయరాదని అన్నారు. హెల్త్ సెంటర్ ని రద్దు చేయాలనీ కార్మిక శాఖ లేబర్ కమిషనర్కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కార్మికులారా కార్మిక సోదరులారా ఈ ప్రైవేటు కాంట్రాక్టులకు బుద్ధి చెప్పే విధంగా మీరు ఎవరు ఈ రక్త పరీక్షలు చేసుకోవద్దని వెల్ఫేర్ బోర్డు లో ఉన్న డబ్బులు వృధా కాకుండా ఉండాలంటే ప్రజలే బాధ్యత వహించాలి మీరు రక్త పరీక్ష చేయడానికి వచ్చిన వారు తరమి తరిమి కొట్టాలని, అలాగైతేనే వెల్ఫేర్ బోర్డులో డబ్బులు అలాగే ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి, చంద్రశేఖర్, నర్సింగ్ రావు, కాట్రావత్ కవిత, కనకరాజు,సునీత కార్మికులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక స్థైర్యాన్ని పెంపొదిస్తాయి

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.**

కేశంపేట,(క్రైమ్ మిర్రర్):మానవ జీవితంలో క్రీడలు,వినోదాలు, భక్తి పరవస్యం మానసిక స్థైర్యాన్ని ఎంతగానో పెంపొందిస్తుందని ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంటును ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తో పాటు బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ క్రీడలు ఆడడం వలన ఒత్తిడిని తగ్గించి జట్టు స్ఫూర్తి తో పాటు యువకులలో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు.క్రీడల ద్వారా ఓటమిని అంగీకరించే గుణం,గెలుపు కోసం పోరాడే పట్టుదల, సమయపాలన జట్టుగా పనిచేసే నైపుణ్యం అలవడుతాయన్నారు.క్రీడలు ఆడటం వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు రక్తప్రసరణ మెరుగవుతుందని అన్నారు. గ్రామాలలోని నాయకులు ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలని, మిగతా సమయంలో గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. గ్రామాలను పార్టీలకతీతంగా అభివృద్ధి చేసే ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. నాయకులు అభివృద్ధి చెందడం కాదని ప్రజలతో పాటు గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించాలని కోరారు.రాష్ట్ర స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నిర్దవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, లింగందన సర్పంచ్ నాగిళ్ల వెంకటేష్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,వీర్లపల్లి సర్పంచ్ పాండు,తూర్పుగడ్డ తండా సర్పంచ్ థౌర్యా నాయక్,నాయకులు తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,యారం శేఖర్ రెడ్డి,ఆంజనేయులు యాదవ్,యాదయ్య,జంగయ్య,రాంరెడ్డి, సుదర్శన్,శివా యాదవ్ నాగరాజు,మురళి,పల్లటి క్రిష్ణ,సత్యనారాయణ,వార్డు సభ్యులు, గ్రామస్థులు,టోర్నమెంట్ యాజమాన్యం,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సంతాప సభలో పాల్గొన్న: దైద రవీందర్

**నకిరేకల్ క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన తన ఆత్మీయ మిత్రుడు ఇంటర్ క్లాస్ మేట్ అయిన బెల్లి జనార్ధన్ యాదవ్ ఇటీవల మరణించగా సంతాప సభలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

# యాది లాల్ ను సన్మానించిన ఎల్.ఎన్.రెడ్డి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన అండేకార్ యాదిలాల్, బార్ అసోసియేషన్ సభ్యులను బుధవారం సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి ఆమనగల్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# బుద్వేల్ గ్రామ చర్చి స్థలాన్ని ప్రజల సౌకర్యార్థం ఉపయోగించాలి

**తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు వినతి**


**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో చర్చి స్థలాన్ని ప్రజల ఉపయోగార్థం అందించాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌లను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. బుద్వేల్ గ్రామంలో చర్చి స్థలాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయం తమ ఆదీనంలోకి తీసుకోని ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టిందన్నారు. గేటు ఏర్పాటు చేసుకొందని దీంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఇదే విషయాన్ని గడ్డం ప్రసాద్, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి విన్నవించామన్నారు. దీనిని వారు సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.





# ధోతీ-స్టైల్‌లో స్టార్ హీరోయిన్.. డ్రెస్ ధర ఎన్ని లక్షలో తెలుసా?

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఫ్యాషన్ మారథాన్‌లో సందడిగా కనిపించింది. ఆపై తన కొత్త సినిమా ది బ్లఫ్ ప్రెస్ టూర్‌లో పాల్గొని అందరి చూపు తనవైపు తిప్పుకుంది. హాలీవుడ్ దర్శకులు రూసో బ్రదర్స్ ది బ్లఫ్ చిత్రాన్ని తెరకెక్కించారు. ఫిబ్రవరి 25న అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఇంగ్లీష్‌తోపాటు తెలుగులో కూడా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ మూవీలో ప్రియాంక చోప్రా ఒక సముద్రపు దొంగ పాత్రలో నటించింది. క్రూరమైన హింసాత్మక గతాన్ని వదిలేసి తన కుటుంబాన్ని కాపాడుకోవాలనుకునే ఒక మహిళ చేసే పోరాటమే ఈ సినిమా అసలు కథ. ది బ్లఫ్ మూవీ ప్రెస్ టూర్‌లో సరికొత్త డ్రెస్‌లో ప్రియాంక చోప్రా పాల్గొంది. ఖరీదైన ధోతీ-స్టైల్ దుస్తులు ధరించి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ దుస్తులను జిమ్మెర్మాన్ బ్రాండ్ నుండి తయారు చేశారు. లూనా డ్రేప్డ్ హారేమ్ ప్యాంట్స్ ధర రూ. 1.43 లక్షలు, కోఆర్డినేటింగ్ సిల్క్ శాటిన్ షిఫాన్ టాప్ ధర రూ.77వేలు. మొత్తం ధర సుమారు రూ. 2.20 లక్షలు అని తెలుస్తోంది. లో-బ్యాక్ డిజైన్‌తో చేసిన ఈ ధోతీ డ్రెస్ చాలామందిని ఆకట్టుకుంది.రాజమౌళి, మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'వారణాసి' (ఝుతీఝుఋుంఱ). ఇందులో ప్రియాంక చోప్రా మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. వారణాసి మూవీతో హాలీవుడ్ నుంచి ఆమె తిరిగి ఇండియన్ సినిమాకు వస్తుంది. బాలీవుడ్, హాలీవుడ్ ఇండస్ట్రీలలో ప్రియాంక తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది.





# 'గుప్పెడంత మనసు' జగతి మేడమ్ షాకింగ్ సినిమా

స్వతహాగా కన్నడ అమ్మాయి అయిన జ్యోతిరాయ్.. 'గుప్పెడంత మనసు' సీరియల్‌లో జగతి మేడమ్‌గా తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది. కొన్నేళ్ల క్రితం ఉన్నట్లుండి పూర్తిగా సీరియల్స్ చేయడం తగ్గించేసిన ఈమె, సినిమాలు చేస్తూ వచ్చింది. ఈ క్రమంలోనే 'కిల్లర్' పేరుతో తెరకెక్కుతున్న చిత్రం నుంచి అప్‌డేట్ వచ్చేసింది. తాజాగా టీజర్ రిలీజ్ చేశారు.సీరియల్‌లో పద్ధతి అయిన పాత్రల్లో కనిపించిన జ్యోతిరాయ్.. ఈ సినిమాలో సూపర్ ఉమన్ తరహా పాత్ర చేసినట్లు టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. టెరర్రిస్ట్(ఉగ్రవాది), వ్యాంపైర్(రక్త పిశాచి), స్పై(గూఢచారి) అనే కన్ఫ్యూజన్.. జ్యోతి పోషించిన పాత్రలో చూపించారు. ఓవైపు ఫుల్ రొమాన్స్ చూపిస్తూనే మరోవైపు ఈమె పాత్రతో యాక్షన్ కూడా చేయించారు. ఈమె భర్త పూర్వజ్.. ఇదే మూవీలో పోలీస్‌గా నటించాడు. టీజర్ అయితే ఆసక్తికరంగానే ఉంది. మరి మూవీ ఎలా ఉంటుందనేది చూడాలి?

# అమెరికా వీసా కష్టాలతో గాయపడ్డ సింహం

## ట్రైజర్ విడుదలలో నటదర్శకుడు తరుణ్ భాస్కర్

నూతన తరహా సినిమాలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు తరుణ్ భాస్కర్ మరోసారి వార్తల్లో నిలిచారు. 'పెళ్లి చూపులు'తో టాలీవుడ్‌కు న్యూ ఏజ్ కథనం ఎలా ఉండాలో చూపించిన ఆయన, 'ఈ నగరానికి ఏమైంది' సినిమాతో కల్ట్ ఫాలోయింగ్ సంపాదించారు. దర్శకుడిగానే కాకుండా నటుడిగానూ వరుస చిత్రాలతో బిజీ అవుతున్న తరుణ్ భాస్కర్ ఇప్పుడు 'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రానికి కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, ఫరియా అబ్దుల్లా, మానసా చౌదరి కథానాయికలుగా నటించారు. దర్శకుడు పవన్ సాధినేని సమర్పకుడిగా వ్యవహరించడం విశేషం. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్ కలిపిన 'ట్రైజర్' ను తాజాగా విడుదల చేశారు. విడుదలైన ట్రైజర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. కామెడీ, వ్యంగ్యం, యాక్షన్ అంశాలను కలగలిపి సరదాగా రూపొందించినట్లు కనిపిస్తోంది. కథాంశం విషయానికి వస్తే? అమెరికా వెళ్లాలని కలలు కనే ఓ యువకుడి జీవితంలో చోటుచేసుకునే సంఘటనల చుట్టూ సినిమా తిరుగుతుంది.

# మృణాళ్ చుట్టూ పెళ్లి రూమర్లు

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ ఈ మధ్య కాలంలో డేటింగ్, పెళ్లి రూమర్లతో హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు. ఈ రూమర్స్ మధ్య బాలీవుడ్ హీరో చేసిన పని హాట్ టాపిక్‌గా మారింది. యంగ్ హీరో సిద్ధాంత్ చతుర్వేది మృణాల్‌పై పూల వర్షం కురిపించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. మృణాల్ ఠాకూర్, సిద్ధాంత్ చతుర్వేది కలిసి నటించిన తాజా చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఈ జంట ఒక ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవెంట్ వేదిక బయట ఫొటోగ్రాఫర్లతో మాట్లాడుతున్న మృణాల్‌పై సిద్ధాంత్ గొడుగులో నింపుకుని తెచ్చిన పూలతో అకస్మాత్తుగా పూల వర్షం కురిపించాడు. దీనికి మృణాల్ ఇచ్చిన స్మైల్ రియాక్షన్ నెటిజన్లను ఆకట్టుకుంది. అక్కడితో ఆగని సిద్ధాంత్, అదే ప్రమోషనల్ ఈవెంట్ స్టేజ్‌పైనా మరోసారి మృణాల్‌పై పూలు చల్లాడు. ఈ రెండు ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో వీరిద్దరి మధ్య ఏదైనా ప్రత్యేక బంధం ఉందా అనే చర్చలు మొదలయ్యాయి. అభిమానులు, నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఊహాగానాలు పెంచుతున్నారు. మరోవైపు మృణాల్ ఠాకూర్ తమిళ స్టార్ హీరో ధనుష్‌తో డేటింగ్‌లో ఉందనే వార్తలు కూడా కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఫిబ్రవరి 14న వీరిద్దరి పెళ్లి జరుగుతుందనే రూమర్లు వచ్చినప్పటికీ మృణాల్ టీమ్ వాటిని ఖండించింది. అవి కేవలం పుకార్లేనని స్పష్టం చేసింది. అయినప్పటికీ ఈ డేటింగ్ వార్తలు మాత్రం పూర్తిగా చల్లారలేదు. సిద్ధాంత్‌తో మృణాల్ తరచుగా కలిసి కనిపించడం కూడా కొత్త చర్చలకు దారితీస్తోంది. అయితే వీరిద్దరూ కలిసి సినిమా చేస్తున్న కారణంగా ప్రమోషన్లలో భాగంగానే కలుస్తున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి. 'దో దీవానే షెహర్ మే' చిత్రం ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానుండగా, అడివి శేష్‌తో కలిసి నటించిన తెలుగు సినిమా 'డెకాయిట్' ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతోంది.





# ఎ పుష్ప 2 తర్వాత బన్నీ నెక్స్ట్ స్టెప్.. జోడీగా ప్రభాస్ హీరోయిన్..!

'పుష్ప 2'తో దేశవ్యాప్తంగా అల్లు అర్జున్ స్టార్‌డమ్ ఏ స్థాయికి చేరిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ ఇమేజ్‌ను పాన్-ఇండియా రేంజ్‌లో మరింత స్ట్రాంగ్‌గా ఎస్టాబ్లిష్ చేసిన ఈ సినిమా తర్వాత బన్నీ చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్-ఇండియా సినిమాలో నటిస్తున్నాడు. హై ఎనర్జీ యాక్షన్, గట్టి ఎమోషన్, కమర్షియల్ టచ్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా బన్నీ కెరీర్‌లో మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అట్లీ ప్రాజెక్ట్ పూర్తయ్యాక అల్లు అర్జున్ పూర్తిగా డిఫరెంట్ కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకు రావాలని ప్లాన్ చేస్తున్నాడట. అదే క్రమంలో ఇప్పటికే అధికారికంగా ప్రకటించిన అల్లు అర్జున్ -- లోకేష్ కనగరాజ్ కాంబినేషన్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'ఖైదీ', 'విక్రమ్', 'లియో', 'కూలీ' వంటి సినిమాలతో ఇంటెన్స్ నరేషన్, స్టైలిష్ యాక్షన్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేష్ కనగరాజ్‌తో బన్నీ సినిమా అంటే సహజంగానే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ సినిమా పాన్-ఇండియా స్థాయిలో రూపొందనుండగా, యాక్షన్‌తో పాటు ఎమోషనల్ డెప్త్ కూడా బలంగా ఉండనుందని సమాచారం. లోకేష్ మార్క్ రియలిస్టిక్ టోన్‌కు అల్లు అర్జున్ ఎనర్జిటిక్ స్క్రీన్ ప్రెజెన్స్ జతకలిస్తే ఓ ఫ్రెష్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ వస్తుందని అభిమానులు భావిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్‌లు ఈ ప్రాజెక్ట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎంపికపై తాజాగా ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్‌ని ఫిమేల్ లీడ్‌గా తీసుకునే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ప్రభాస్‌తో 'సాహో'లో నటించడం ద్వారా తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రద్ధా, ఇటీవల 'స్త్రీ 2' సినిమాతో తన నటనకు విమర్శకుల ప్రశంసలు, అవార్డులు కూడా అందుకుంది. ఆ సినిమా తర్వాత ఆమె చేసే ప్రతి ప్రాజెక్ట్‌పై నార్త్‌తో పాటు సౌత్‌లోనూ ఆసక్తి పెరిగింది.